నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com



సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టసాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్‌రావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి లుకలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలోఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న సంకల్పంతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అందుతున్నాయన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70 148 మంది ప్రజలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏదైనాప్పటికీ సన్నబియాన్ని రద్దు చేయరన్నారు. శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయే పథకం సన్నబియ పథకమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలతో పాటు పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా గొప్ప కార్యక్రమాలు ముందుకు తీసుకువచ్చారన్నారు. ఈకార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, నాయకులు మహమ్మద్ చోటే, పోశాల వెంకన్న గౌడ్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, గుంటి ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మ గూని ప్రభాకర్ గౌడ్, డైరెక్టర్ గుంటి కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి, జిల్లా నాయకులు శ్రీపాద సతీష్, అక్బర్, తీగల సునీత నాంపల్లి రవీందర్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రంజిత్‌కుమార్ నియామకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రాష్ట్ర సంయుక్త కార్య దర్శిగా వరంగల్ తూర్పు నియోజక వర్గానికి చెందిన రావుల రంజిత్ కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు మంగళ వారం కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కమిటీ అధ్యక్షురాలు ప్రీతి పాండ్యా ప్రకటించిన రాష్ట్ర కమిటీలో సంయుక్త కార్యదర్శిగా రావుల రంజిత్ కుమాం కు అవకాశం కల్పించారు. ఈసందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వినియోగదారులను చైతన్య పరుస్తూ క్రియాశీలకంగా సేవలందిస్తున్న తనకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తించి పదవీ అప్పగించిన జాతీయ నాయకులు డాక్టర్ అనంతశర్మ, ప్రీతి పాండ్యా, దేవేంద్ర తివారి, సెల్వరాజ్, సెనాయ్ సహకరించిన చక్రపాణి, సుదర్శన్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

నవతెలంగాణ - పర్వతగిరి



రాష్ట్రంలోని ప్రతీ నిరుపేదల ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్‌లు అన్నారు. మండలంలోని తురుకల సోమారం, పర్వతగిరి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా మంగళవారం వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డు కలిగియున్న ప్రతీ ఒక్కరికీ ఉచితంగా సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా సన్న బియ్యం పథకం శాశ్వతంగా ఉంటుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగియున్న ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి వారు కోరారు. ఈకార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ టి.వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, టి.సోమారం మాజీ ఎంపీటీసీ మహ్మద్‌ఆలీ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, నాయకులు లచ్యానాయక్, సుధాకర్, రేషన్ డీలర్ గడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న అల్లాడి కిరణ్ కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ నగరానికి చెందిన అల్లాడి కిరణ్ కుమార్ మణిపూర్ లోని బిర్ టికేంద్రజిత్ యూనివర్సిటీ నుండి మంగళవారం డాక్టరేట్ అందుకున్నారు. అల్లాడి కిరణ్ కుమార్ ప్రస్తుతం మామునూరు లోని పాత్ ఫైండర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ డిజైన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ నానోస్పాంజేస్ ఫర్ ద ట్రీట్‌మెంట్ ఆఫ్ వేజినల్ కాండిడియాస్ అనే అంశంపై డాక్టర్ గణేష్ కుమార్ పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధానికి డాక్టరేట్ లభించినట్లు తెలిపారు. కాగా మణిపూర్‌లోని బిర్‌టికేంద్రజిత్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న కిరణ్ కుమార్‌కు పాత్ ఫైండర్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు, స్నేహితులు, బంధువులు శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రూప్-1 ఫలితాల్లో...

మెరుగైన ర్యాంక్ సాధించిన రాహుల్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా, ఖిల్లా వరంగల్ మండలం, మామునూర్‌కు చెందిన గాలి రాహుల్ ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ జాబితాలో లో 555వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్-1 ఎస్సీ కేటగిరి లో 23వ ర్యాంక్ సాధించారు. గాలి రాహుల్ 2023-2024 లో టీజీపీఎస్సీ నిర్వహించిన ఏవో, జేఏఓ పరీక్షలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యారు. ప్రస్తుతం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో జేఏఓ గా విధులు నిర్వహిస్తున్నారు.

నారాయణరావుకు కేసీఆర్ ఫోన్‌లో పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మేనత్త, వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు తల్లి తక్కళ్లపల్లి సుభద్రదేవి ఇటీవల మరణించగా మంగళవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు తక్కళ్లపల్లి నారాయణరావు, భాస్కర్‌రావు, వరదా రాజేశ్వర్‌రావు లను ఫోన్ చేసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

● ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ని మంగళవారం ఆయన స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సాయంత్రం సమయాలలో గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పలు సూచనలు చేశారు. అలాగే రాత్రి వేళలో రౌడీషీటర్‌లను చెకింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మామునూరు ఏసీపీ తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ మరమ్మతులకు మరో మూడురోజులు

'మిషన్ భగీరథ' వల్లే టన్నెల్ నిర్మాణం..

కొనసాగుతున్న డీవాటరింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

దేవాదుల మూడో దశ మూడో ప్యాకేజీలో ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ లీకేజీతో గత మూడురోజులుగా మరమ్మతులు చేయడానికి డీవాటరింగ్ చేస్తున్నారు. సీపేజీ తీవ్రంగా వుండడంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. మరమ్మతులు పూర్తి చేయడానికి మరో మూడురోజులు పడుతుందని నీటిపారుదల శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. దేవన్నపేట పంప్ హౌజ్ వద్ద మోటర్‌ను ఆన్ చేశాక 49.5 కిలోమీటర్ల మేరకు గోదావరి జలాలు ప్రయాణించి ధర్మసాగర్ రిజర్వాయర్‌లో పడడానికి ముందు 200 మీటర్ల ప్రాంతంలో టన్నెల్‌లో సీపేజీ ఏర్పడింది. మోటర్ ఒకరోజు మొత్తం రన్ అయ్యాక రెండోరోజే టన్నెల్‌లో లీకేజీ ఏర్పడి భారీగా గోదావరి జలాలు వృధా అయ్యాయి. సమాచారం అందుకున్న నీటిపారుదల శాఖాధికారులు వెంటనే దేవన్నపేట పంప్‌హౌజ్‌లో మోటర్‌ను ఆఫ్ చేశారు.

మూడురోజులుగా డీవాటరింగ్..

ధర్మసాగర్ రిజర్వాయర్‌కు 200 మీటర్ల ముందు టన్నెల్‌లో ఏర్పడిన సీపేజీని గుర్తించి మరమ్మతులు చేయాలంటే తొలుత డీవాటరింగ్ చేయాల్సి వుంటుంది. ఈప్రక్రియ వెంటనే ప్రారంభించినా సరైన సామర్థ్యం కలిగిన మోటర్లను బిగించకపోవడంతో డీవాటరింగ్‌లో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీంతో ఎక్కువ సామర్థ్యం కలిగిన మోటర్లను బిగించి డీవాటరింగ్ చేయడం ప్రారంభించారు. దీంతో త్వరితగతిన డీవాటరింగ్‌ను పూర్తి చేసి సీపేజీని గుర్తించి వెంటనే మరమ్మతులు పూర్తి చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేశారు.

మరో మూడురోజులు..?

డీవాటరింగ్‌లో జాప్యం జరగడంతో సీపేజీని గుర్తించడంలోనూ ఆలస్యం జరుగుతుంది. డీవాటరింగ్‌ను వెంటనే పూర్తి చేయగలిగితే వెంటనే లీకేజీని గుర్తించి మరమ్మతులు చేయగలిగే అవకాశముంటుంది. మరమ్మతులకు మరో మూడురోజులు పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

'మిషన్ భగీరథ' వల్లే టన్నెల్ నిర్మాణం..

ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద మిషన్ భగీరథ ప్రాజెక్టుకు చెందిన నాలుగు పైప్‌లైన్‌లు వుండడం వల్లే దేవాదుల ప్రాజెక్టు మూడో దశ మూడో ప్యాకేజీలో రామప్ప నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వరకు 49.5 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం చేయాలని నిర్ణయించాల్సి వచ్చింది. మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల కింద నుండి టన్నెల్‌ను నిర్మించారు. టన్నెల్ నిర్మాణం కాకుండా పైప్‌లైన్‌ను మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల మీదుగా నిర్మించాలంటే 7 మీటర్ల ఎత్తులో నిర్మించాల్సి వచ్చేది. దీంతో టన్నెల్ నిర్మాణమే సులభమని అధికారులు భావించారు. 49.5 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణంలో ఎక్కడా సీపేజీ కాలేదు. ధర్మసాగర్ రిజర్వాయర్‌కు ముందు 200 మీటర్ల ముందు మాత్రమే సీపేజీ రావడం గమనార్హం. ఏదేమైనా సీపేజీని గుర్తించి మరమ్మతులు పూర్తి చేసి మళ్లీ మోటర్‌ను రన్ చేయడానికి నీటిపారుదల శాఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



సన్న బియ్యం కోసం బారులు తీరిన జనం

రేషన్ షాపులకు 50 శాతమే చేరిన సన్న బియ్యం

అందరికీ అందుతాయో లేదో అనే అనుమానాలు

మంత్రి కోసమే సన్న బియ్యం పంపిణీ ఆలస్యమా..!

నవతెలంగాణ-వరంగల్

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సన్న బియ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి మార్చి 31న సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. దారిద్రరేఖకు దిగువ ఉన్న పేదవారు ఆహార భద్రత కార్డును కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేసామని అధికారులు చెబుతున్నప్పటికీ వరంగల్ జిల్లాలోని ఎనుమాముల, నర్సంపేట, వర్ధన్నపేట గోదాముల నుంచి ఇప్పటికే 50 శాతం మాత్రమే రేషన్ దుకాణాల్లోకి చేరవేసినట్లు సమాచారం. మిగతా 50 శాతం సన్న బియ్యం చేరవేయుటకు మార్చి 30 ఉగాది, 31 రంజాన్, ఏప్రిల్ ఒకటి ప్రత్యేక సెలవు కారణంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో క్షేత్రస్థాయిలో కొంతమేరకు హమాలీలు, అధికారులు లేకపోవడంతో కొంత మేరకు ఈనెల ఆలస్యం అయ్యే పరిస్థితి నెలకొంది. గతంలో దొడ్డు బియ్యం ఇస్తున్నారంటే రేషన్ దుకాణాలలో నుంచి దొడ్డు బియ్యం తీసుకోవడానికి అనాసక్తి చూపడంతో రేషన్ డీలర్లు, దొడ్డు బియ్యం రేషన్ కార్డు దారులు ఎప్పుడు వచ్చి తీసుకుంటారా అని ఉదయం సాయంత్రం దుకాణాలలో డీలర్లు అందుబాటులో ఉండేది. అయినప్పటికీ దొడ్డు బియ్యం తీసుకోవడానికి చాలావరకు ముందుకు రాకపోయేది. అందువల్ల డీలర్లకు అమ్మకంపై వచ్చిన కమిషన్ కూడా నామమాత్రంగా వచ్చేదని తెలుస్తోంది. ప్రస్తుతం సన్నబియ్యం ఇస్తారని తెలుసుకున్న పేదవాళ్ళు ఉదయం నుంచి రేషన్ దుకాణాల ముందు పడికాపులు కాసి సన్న బియ్యం తీసుకోవడానికి ఉత్సాహం కనపరచడంతో కొన్ని రేషన్ దుకాణాల వద్ద పోలీసులను పహారకాసి సన్నబియాన్ని పంపిణీ చేశారంటే సన్న బియ్యం తీసుకోవడానికి కార్డుదారులు ఉత్సాహం చూపిస్తున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండలోనే బారులు తీరారు. గంటల తరబడి ఎదురుచూసిన కొందరికే సన్న బియ్యం ఇచ్చి మరి కొంతమందికి ఈనెల 4 నుంచి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని డీలర్లు చెప్పడంతో సర్కారీ ఇచ్చే సన్న బియ్యం అందుతాయో లేదో అని ఆందోళన పడుతున్నారు. స్థానిక మంత్రి అందుబాటులో లేకపోవడంతోనే నాలుగు రోజుల తరువాతేనే సన్న బియ్యం పంపిణీ చేస్తామని డీలర్లు, అధికారులు చెప్పడంతో ఆహార భద్రత కార్డుదారులు చేసేదేమి లేక ఇంటి ముఖం పట్టారు. వరంగల్, ఖిలావరంగల్, గీసుకొండ మండలాల్లో మార్చి నెల దొడ్డు బియ్యం పంపిణీ చేయడం ఆలస్యం కావడంతో ఈనెల 20 వరకు దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లో చేరవేశారు. ఏప్రిల్ 1 నుండి సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు 50 శాతం సన్న బియ్యం ఇప్పటికే రేషన్ దుకాణాల్లో చేరవేశామని అధికారులు ఒకవైపు చెప్తున్నారు. అదేవిధంగా మార్చి నెల దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లో మిగిలి ఉన్నట్లయితే వాటిని దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేయకుండా పక్కకు పెట్టి ప్రభుత్వం ఆదేశాల మేరకు దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వమే తిరిగి తీసుకునేటట్లు ఉందని సమాచారం. ప్రతి నెలలా నగరంలో బియ్యం పంపిణీ చాలా వరకు ఆలస్యం కావడం జరుగుతుంది. అప్పుడంటే దొడ్డు బియ్యం అని తీసుకోవడానికి ముందుకు రాలేదని కాని ప్రస్తుతం సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులు తీసుకోవడానికి ఉత్సాహం చూపే పరిస్థితి నెలకొంది. అందువల్ల పౌరసరఫరాల అధికారులు ఒకటవ తేదీన ప్రతి రేషన్ దుకాణాల్లోకి 100 శాతం సన్నబియ్యం చేరవేసి ఆహార భద్రత కార్డుదారులందరికీ పంపిణీ చేసేటట్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ ఇకనుంచి అయినా సకాలంలో ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించి పేదల ఆకలి తీర్చాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



సన్న బియ్యం పంపిణీ సద్వినియోగం చేసుకోవాలి

● టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నవతెలంగాణ-నర్సంపేట



సన్న బియ్యం పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 23వ వార్డులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రామానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయాలనే లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఈఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, వార్డు ఇన్‌ఛార్జ్ మాదాసి రవికుమార్, వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, 16వ వార్డు ఇన్‌ఛార్జ్ బానాల శ్రీనివాస్, బైరగోని రవి, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, కోమటి సరోజన, సంగెపు తేజ, పెద్దపెల్లి కేదారి, వేముల జంపయ్య, సృజన, ప్రభుదాస్, రాజు తదితరులు పాల్గొన్నారు. 21, 22 వార్డులలో మాజీ వార్డు కౌన్సిలర్ వేముల సాంబయ్య సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేముల సారంగం, బాణాల శ్రీనివాస్, దండెం రతన్ కుమార్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, సాయి పటేల్, ఎండీ.వాజిద్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, డీలర్ శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్

నవతెలంగాణ-పర్వతగిరి



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కీలక పథకం "రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందని నేటి యువత తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈపథకానికి దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఏప్రిల్ 5 అయితే దరఖాస్తుల స్వీకరణలో రాష్ట్ర సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుందని, రాజీవ్ యువ వికాస దరఖాస్తుల గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు, పురుషులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలకు తగ్గకుండా ప్రభుత్వం ఆర్థికసాయం అందించనుందని, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్‌కౌంటర్‌ల పేరుతో ఆదివాసీలను హత్యలను మానుకోవాలి


నవతెలంగాణ-నర్సంపేట

ఎన్ కౌంటర్‌ల పేరుతో ఆదివాసీలను హత్యలు చేయడం మానుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దయాకర్, ఎలకంటి రాజేందర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ అమరవీరుల స్థూపం ఎదుట సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్‌కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ప్రజాధర్నా ను విజయవంతంచేయాలని వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, బోగి సారంగపాణి, నాయకులు సాంబయ్య, వీరస్వామి, కొమురయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, రంజిత్, అశోక్, క్రాంతి కుమార్, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పులక్క, బొంక్యూరి సౌందర్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, చందు, ఆర్.మదనన్న, కె.రాజేశ్వరి, ఇ.లింగయ్య, నాగరాజు, కొమరమ్మ, రజిత, లక్ష్మి నారాయణ, ఇ.ప్రకాష్, మారపల్లి రేశ్వంత్, తుపాక రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు

నవతెలంగాణ-వరంగల్



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తినగర్ ఆరోగ్య మహిళా క్లినిక్‌లో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని, సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని, ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చిన ట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారు. కాబట్టి వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ జాబిలి, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, ఎల్‌డీ కంప్యూటర్ నాగరాజు, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం

నవతెలంగాణ-నెక్కొండ



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం పేదలకు వరమని పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డిలు అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలోని డీలర్ గోరంట్ల వెంకట్ నారాయణ, ఈదునూరి రవి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పథకాన్ని తహసీల్దార్ రాజ్ కుమార్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పేదలు దొడ్డు బియ్యం తినలేక ఇబ్బంది పడుతున్న క్రమంలో ప్రభుత్వం ఖర్చులు లెక్కచేయకుండా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఆనాడు 10 ఏళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏనాడు పేదల గురించి ఆలోచించలేదని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల పక్షాన నిలుస్తుందన్నారు. అలాగే దీక్షకుంట్ల, చంద్రగొండ, అలంకాని పేట, గోట్లకొండ, తదితర గ్రామాలలో సన్న బియ్యం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఎజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, అన్వర్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, తాటికాయల యాకయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి..

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని, ఖండిస్తూ హెచ్‌సీయూ భూముల వేలం పాటను విరమి ంచుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హెచ్‌సీయూ పిలుపు ఉండగా హనుమకొండ సుబేదారిలో పోలీసులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డిని, జిల్లా నాయకులను జిల్లాలో కేయూ పరకాల పోలీస్ స్టేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈచర్యలను ప్రజలు, ప్రజాస్వా మ్యవాదులు ఖండించాలన్నారు. ఈసందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూకు ధర్నాకు పిలుపునివ్వగా వెళ్లకుండా ముందస్తుగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా సహకార దర్శి జశ్వంత్, పరకాల మండల అధ్యక్షకార్యదర్శులు బొచ్చు ప్రశాంత్, ఈశ్వర్‌లను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తాం

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో 24 గంటల వైద్య సేవలు అందేలా చూస్తామని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. మంగళవారం పీహెచ్‌సీని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి మంగళవారం పీహెచ్‌సీల్లో ఆరోగ్యమహిళ క్లినిక్ నిర్వహిస్తుండున పరీక్షల కోసం వచ్చిన మహిళలతో ఆయన మాట్లాడారు. 11:45 గంటల వరకు 32 మంది మహిళలు పరీక్షించుకున్నారని మండల వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ రమాదేవి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ మంగళవారం ప్రభుత్వ పీహెచ్‌సీల్లో మహిళలకు ప్రత్యేకంగా మహిళా డాక్టర్‌ను కేటాయించి వైద్యసేవలు నిర్వహిస్తారని గర్భిణీలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించి మండల ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, వైద్య సిబ్బంది ఆశాలు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించండి



నవతెలంగాణ-ధర్మసాగర్

ముప్పారం గ్రామంలోని చారిత్రాత్మకమైన శ్రీముఖ్యనాథ స్వామి దేవాలయ పునర్నిర్మాణాని కి అందరు సహకరించాలని ఆలయ చైర్మన్ శివసాన్ని ప్రవీణ్ రవీంద్ర కోరారు. మంగళవారం మండలంలోని గ్రామంలో శ్రీ ముఖ్యనాథస్వామి ఆలయంలో ఈనెల 6న సీతారాముల కల్యాణాన్ని మొట్టమొదటిసారిగా నిర్వహించనున్నందున ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సీఐ అడ్డూరి ప్రవీణ్ కుమార్, ఎస్ఐ ఎక్కిరాల నరసింహరావులను ముప్పారం గ్రామం మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొనెల సమక్క రాజయ్య, గైకృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కొరిమి సతీష్, గొనేల మల్లయ్య, ఉపాధ్యక్షులు గుంటీపల్లి సంపత్ కుమార్, కోరుకొప్పుల అనిల్ కుమార్, సభ్యులు మేకల శ్రీకాంత్, గూల్ల కొమురయ్య, ధర్మకర్తలు మర్రిపల్లి వెంకటస్వామి, ఎర్ర చేరాలు, కందుకూరి రమేష్, కంధారపు రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ర్యాంకర్ తేజస్విని రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-శాయంపేట

గ్రూప్ -1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 4వ ర్యాంక్ సాధించిన మండలంలోని తహరాపూర్‌కు చెందిన జిన్నా తేజస్విని రెడ్డిని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో దొయపుడి శ్రీనివాసారావు, చొక్కారావు, రాజు పాల్గొన్నారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రంలో అన్నదానం



నవతెలంగాణ-నక్కలగుట్ట

జీడబ్ల్యూఎంసీ 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు సోదరుడు మామిండ్ల సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రం, కాజీపేట దర్గారోడ్డు, సైనిక్‌పురిలోని మదర్ ఫౌండేషన్ ఆర్ఫనేజ్ సంస్థలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కర్నె రాధాకృష్ణకు డాక్టరేట్

నవతెలంగాణ-శాయంపేట

కర్నె రాధాకష్ణ తమిళనాడులోని నూరుల్ ఇస్లాం యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. యూనివర్సిటీలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ఎన్ఎఫిషియంట్ విటువి అండ్ వీటుఐ కమ్యూనికేషన్ యూజింగ్ అడహాక్ నెట్వర్క్ ఫర్ ట్రాఫిక్ ఫోర్ క్యాస్టింగ్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ టీకే శ్రీజ పర్యవేక్షణలో ఈ పరిశోధన కొనసాగింది. రాధాకృష్ణ రాసిన పదికి పైగా ఆర్టికల్స్ పలు జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురితమయ్యాయి.

బదిలీపై వెళుతున్న కానిస్టేబుల్‌కు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో గత ఐదేళ్లుగాపోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్ రంజిత్ కుమార్ ఇటీవల హనుమకొండ ట్రాఫిక్‌కు బదిలీ కావడంతో మంగళవారం పోలీస్ స్టేషన్లో రంజిత్‌కుమార్‌ను మంగళవారం సీఐ రంజిత్‌రావు, దామెర ఎస్ఐ అశోక్‌లు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నక్కలగుట్ట

వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. జీడబ్ల్యుఎంసీ 31వ డివిజన్ శాయంపేట కూడలి కేంద్రంలో వేల్పుల వీరస్వామి జ్ఞాపకార్థం శ్రీ దుర్గా గ్రానైట్‌సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన శ్రీ దుర్గా గ్రానైట్స్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


నిశాంత్‌కు గ్రూపు-1లో335 ర్యాంకు



నవతెలంగాణ-నయీంనగర్

హనుమకొండలోని 56వ డివిజన్‌లోని ఎస్‌విఎస్ హోమ్స్‌కు చెందిన బూరగడ్డ నిశాంత్ గ్రూప్-1లో 335వ రాష్ట్రర్యాంకు, గ్రూప్-2లో 96వ ర్యాంకు సాధించి తన సత్తా చాటాడు. ఇతని తల్లిదండ్రులు టి. శ్రీదేవి, బి.రాంబాబు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. నిశాంత్ ఎన్ఐటి వరంగల్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసి, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో వచ్చిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదులుకొని సివిల్స్ సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పరీక్షలకు సన్నద్ధమయ్యాడు. భవిష్యత్తులో సివిల్స్ కూడా సాధించాలని స్నేహితులు , బంధుమిత్రులు ఆశిస్తున్నారు.

జాబ్ మేళాతో యువతకు ఉపాధి : ఎస్ఐ



నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామం లోని యువతకు మంగళవారం సాయంత్రం ఈనెల 4న పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాపై దామెర ఎస్ఐ కొంక అశోక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా చదువుతూనే సమయాన్ని వధా చేయకుండా ప్రైవేటు ఉద్యోగంలో నైనా చేరాలన్నారు. ప్రైవేటు ఉద్యోగం చేయడం ద్వారా తల్లిదండ్రులకు కుటుంబానికి కొంత చేదోడువాదోడుగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు అనేక కష్టనష్టాలకోర్చి చదివించారని వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఈనెల 4 నిర్వహించే జాబ్ మేళాలో తమ విద్యార్హతలకు అనుగుణంగా పాల్గొని వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొంది జీవితాన్ని ఒక అడుగు ముందుకు వేసుకోవాలని సూచించడం జరిగింది. యువత ముందుగా ఏదో ఒక కంపెనీలో చేరి ఉద్యోగం చేసుకుంటూనే ప్రభుత్వ ఉద్యోగానికి సైతం చదువుతూ ఉండడంవల్ల కొంత కాలాన్ని వధా చేయకుండా ఉంటుందన్నారు ప్రతి ఒక్క నిరుద్యోగి ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామానికి చెందిన నిరుద్యోగ మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు మహిళ నిరుద్యోగులు నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో తప్పనిసరిగా తాము పాల్గొని ఉద్యోగాన్ని సాధిస్తామని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మున్సిపల్ కార్యాలయం రికార్డుల గదిలో మాజీ కౌన్సిలర్ దౌర్జన్యం

రికార్డు, జూనియర్ అసిస్టెంట్‌లకు మెమో జారీ - ఇంతకు రికార్డు గదిలో ఏం జరిగింది ?

నవతెలంగాణ-పరకాల

పరకాల మున్సిపల్ కార్యాలయంలోని రికార్డులు భద్రపరిచే గదిలో ఓ మాజీ కౌన్సిలర్ దౌర్జన్యానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గత నెల 26న పరకాల పట్టణానికి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ మున్సిపల్ కార్యాలయంలోని రికార్డుల గదికి వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిస్టెంట్‌ను ఓ ఇంటికి సంబంధించిన రికార్డుల కావాలని కోరగా దాంతో రికార్డ్ అసిస్టెంట్ ఆర్‌టీఐ కింద కావలసిన సమాచారం కోరాలని సూచించడంతో ఆ మాజీ కౌన్సిలర్ రికార్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నానాహంగామా సష్టించిన వైనం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. అంతటితో ఆగకుండా మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ జూనియర్ అసిస్టెంట్ సహకారంతో బాధిత రికార్డ్ అసిస్టెంట్ నుండి బీరువా తాళాలు స్వాధీనం చేసుకోని సుమారు 30 నిమిషాలు రికార్డు రూములో గడిపారనేది సమాచారం. ఈ విషయంపై పరకాల మున్సిపల్ కమిషనర్ ఇప్పటికే రికార్డు అసిస్టెంట్ తో పాటు, జూనియర్ అసిస్టెంట్‌కు మెమో జారీ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. కార్యాలయంలో హంగామా సష్టించిన ఆ మాజీ అకౌన్సిలర్ ఎవరు...? అసలు రికార్డు గదిలో ఏం జరిగింది ? మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందనేది పలువురి అభిప్రాయం.

హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలి

- ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకులపై పోలీసుల నిర్బంధాన్నిఆపాలని, హెచ్‌సీయూ భూముల వేలం పాటలను వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మంద సుచందర్ అధ్యక్షతన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా కా ర్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూ గేటు ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సీపీఐ(ఎం) పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాలపై, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతలు అనేక మాయమాటలు చెప్పి ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను విక్రయించడం ఎలా సరైందని అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. యూనివర్సిటీ అభివద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారన్నారు. సోమవారం ఆకస్మికంగా పెద్దఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అమ్మవద్దని ప్రశ్నిస్తున్న విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, భూముల అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని,అరెస్టుచేసిన విద్యార్థులను, పార్టీ శ్రేణులను తక్షణం విడిచిపెట్టాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు రాగుల రమేష్, మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, పుల్ల అశోక్, వేలు సుమన్, రజిత, డి. రమేష్, జూకంటి పద్మ, ఎస్.మౌనిక, సమ్మక్క, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

కేయూలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘా ల ఆధ్వర్యంలో హెచ్‌సియు విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ, హెచ్‌సియు భూములను పెట్టుబడిదారులకు కట్టబెట్టాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి మొదటి గేటు వద్ద దగ్ధం చేసేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పో లీసులకు విద్యార్థిసంఘ నాయకులకు మధ్య తీవ్రమైన తోపులాట జరిగింది. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మొదటి గేటు ముందు ఉన్న ప్రధాన రహదారిపై గంటసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్‌సియు విద్యార్థుల పట్ల అప్రజస్వామికంగా వ్యవహరిస్తూ, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన ముసుగులో రియల్ ఎస్టేట్ ,పెట్టుబడుదారి కార్పొరేట్ కంపెనీలకు యూనివర్సిటీ భూములను అప్పనంగా కట్టబెట్టే కుట్రపూరిత చర్యలను ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. హెచ్‌సియు విద్యార్థులపై లాఠీఛార్జికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకొని, అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, జరిగిన సంఘటనలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి లోకానికి బే షరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి, భాష బోయిన సంతోష్, బి.నరసింహారావు, బైరపాక ప్రశాంత్, జెట్టి రాజేందర్, మాచర్ల శరత్ చంద్ర, సుమన్, మాలోత్ రాజేష్, కె.శ్రావణ్, గణేష్, మర్రి మహేష్, ఇ.సాయికుమార్, ఎ.గణేష్, మచ్చ పవన్ కళ్యాణ్, శివ నాస్తిక్, గణేష్, యాదగిరి, వేల్పుల చరణ్, ప్రణీత్, వంశీకష్ణ, వీరు, సూర్యకిరణ్, రంజిత్, దామోదర్, అఖిల్, రాజేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బుల్డోజురుల ప్రభుత్వం

- హెచ్‌సీయూ భూముల జోలికొస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు
- అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజురులప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఉదయం కాకతీయ యూనివర్సిటీలోని న్యూ పీజీ బాయ్స్ హాస్టల్స్ లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి కేయూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో బుల్డోజర్లను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వేయవద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు.

ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి వెళ్లమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, యూనివర్సిటీ కమిటీ సభ్యులు ఏం రాహుల్, తదితరులు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టు



పరకాల : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపి వేయాలని పో రాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పరకాల పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యు డు మడికొండ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చుఈశ్వర్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయాలనుకోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం హెచ్ సియు భూముల వేలాన్ని తక్షణమే విరమించుకోవాలన్నారు. లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరగనున్నట్లు వెల్లడించారు.

పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం













నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రతీ నిరుపేద కుటుంబానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ 5వ డివిజన్ రెడ్డికాలనీ సన్నబియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదలందరూ తినేలా సన్నబియ్యం అందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీని లాంఛనంగా ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, బంక సంపత్ యాదవ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంఅందించడమే కాంగ్రెస్ లక్ష్యం : టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

ఐనవోలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఐనవోలు మండల కేంద్రంలోనీ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని పెరుమాండ్లగూడెంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ అధ్యక్షతన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా కాంగ్రెస్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు రాజారపు వెంకటేశ్వర్లు బొల్లెబోయిన రవి, పిడుగు దయాకర్, కోల రాజు, పిడుగు యాకయ్య, పిడుగు మల్లయ్య, ఉడుత రవి, పులిగిల్ల కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

56వ డివిజన్‌లో సన్నబియ్యం పంపిణీ

నయీంనగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని 56వ డివిజన్ పరిధిలోని రేషన్ షాపులలో మంగళవారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకారి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేదప్రజలకు సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని ప్రారంభించి, పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన ఆలోచిస్తున్నాడానికి ఇది ఒక ఉదాహరణ అని, ఈ సందర్భంగా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలనే ఒకగొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులుచింత రమేష్‌గౌడ్, దూలం సదానందం గౌడ్, భూక్యా విజయ్‌నాయక్, రుద్రోజు మణీంద్రనాథ్, దూలం పరమేష్‌గౌడ్, బూర్ల శ్రీను, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, గోడిశాల సునీత పాల్గొన్నారు.

పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం

ఎన్జీవోస్‌కాలనీ : ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా కాజీపేట్, సోమిడిలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కులరవీందర్, 63 వ డివిజన్ కార్పొ రేటర్ సయ్యద్ విజయశ్రీరజాలితో కలిసి లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పలడుగుల ఆంజనే యులు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, మహమ్మద్ అంకుష్, సయ్యద్ రజాలి, బైరబోయిన రమేష్, క్రాంతి భరత్, జక్కుల నవీన్, జయరావు, బుర్ర బాబు రావు, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ తదితరలు పాల్గొన్నారు.

దామెర : పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం దామెర మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యంపంపిణీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల ప్రభుత్వం అన్నారు. త్వరలో దామెర మండల కేంద్రంలో మహిళల కోసం స్వయం ఉపాధి కేంద్రంను ఏర్పాటు చేయబోతున్నామని అలాగే పాల డైరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఎం.ప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాసులు, గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, దామర శంకర్, దురిశెట్టి బిక్షపతి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నడికుడ : పేదలు, బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నడికూడ మండల కేంద్రంలోని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. రిబ్బన్ కట్ చేసి, అర్హులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ, ఏసిపి సతీష్‌బాబు, తహసిల్దార్ గుండాల నాగరాజు, ఎంపీడీవో విమల, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఐకేపీ ఏపియం రమాదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్‌రావు, గ్రామకమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మండలంలోని రాయపర్తి గ్రామంలో రేషన్‌కార్డులు కలిగిన వారికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు ప్రారంభించి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గాదె శంకరయ్య, మార్క తిరుపతి గౌడ్, నారగానీ భద్రయ్య, మాట్ల రమేష్, కోటి, మొగిలి, బద్రి, శ్రీనివాస్, రఘుపతి రెడ్డి, రమేష్, సర్వశం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు శ్రీకారం చుట్టారని, ఏ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, పేదవారి గుండెల్లో ఈ పథకం శాశ్వతంగా నిలిచి పోతుందన్నారు. శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని అని, ప్రతిరోజు పండుగ కావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సీఐ ఆర్ సంతోష్, ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మాజీ పిఎసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మాజీసర్పంచ్ పర్వతగిరిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాలవాసు, ప్రధానకార్యదర్శి డీలర్ వెంకటేశ్వర్లు, బరుపట్ల కిరీటి అయోధ్య, మైనార్టీ నాయకులు బాబుమియ, (చిరు)ఖాజా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, డీలర్ల సంఘం మం డల అధ్యక్షులు రామరాజు, జైపాల్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఉడుత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కటాక్షాపూర్‌లో...

కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్ అన్నారు. మండలంలోని కటాక్షాపూర్ పేద ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ సతీష్, రాజన్న, రాజునాయక్, ప్రశాంత్, సారయ్య,శివ,సతీష్,మహేష్,లక్ష్మీ,సుజాత, సమ్మక్క పాల్గొన్నారు.

చెట్టును ఢీ కొట్టిన బైక్... యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తాడ్వాయి



బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం తాడ్వాయి మండలంలోని ఊరట్టం స్తూపం వద్ద జరిగింది. భూపాలపల్లి జిల్లా దూదేకులపల్లి గ్రామానికి చెందిన గుత్తికోయ యువకుడు వెంకటాపూర్ (నూగూరు) మండలం చెర్ల గ్రామంలోని వారి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఊరట్టం స్తూపం వద్ద చెట్టును ఢీకొట్టాడు. దీంతో తలకు ముఖానికి బలమైన గాయాలయ్యాయి. నార్లాపూర్ బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ సిద్ధబోయిన చిన్నక్క కుమారుడు శివరాజ్ మానవత్వం చాటుకున్నాడు. పడిపోయిన వ్యక్తికి నీరు తాగించి ప్రథమ చికిత్స చేసి 108 ద్వారా ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలించాడు. అనంతరం గ్రామస్తులు ఆయనను అభినందించారు.

బియ్యం మాఫియాను అరికట్టేందుకే సన్న బియ్యం పంపిణీ

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం



బియ్యం మాఫియాను అరికట్టేందుకే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రేషన్ నె%శీ% 3 డీలర్ ఇమ్మడి వెంకటేశ్వర్లు. షాపులో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యంను అందిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు.శ్రీమంతుల ఇళ్లలో తిన్నట్లే.. పేద ప్రజలు కూడా ప్రతిరోజూ సన్నబియ్యం తినేలా చేయాలనే సంకల్పంతోనే రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. మండలంలోని సిఎం రిలీఫ్ ఫండ్ 26 మంది లబ్దిదారులకు రూ.8,36,000/చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఆసుపత్రిలో వైద్యము చేయించుకొని డబ్బు లేక అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి ఏరియా చరిత్రలోన అత్యధిక ఉత్పత్తి : జీఎం రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించిన నాటినుండి ఈ ఆర్థిక సంవత్సరం 2024-25లో 37,02,292 టన్నుల బొగ్గు ఉత్పత్తి ఇప్పటివరకు జరగలేదని, ఇది చరిత్ర అని ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జి ఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో మార్చి నెల బొగ్గు ఉత్పత్తి , ఉత్పాదక పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో 6.39 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 5.14 లక్షల టన్నులతో 80శాం ఉత్పత్తి, 6. 39లక్షల టన్నుల రవాణా లక్ష్యానికి గాను 3.89 లక్షల టన్నులతో 61 శాతం సాధించడం జరిగిందని గణాంకాలు వెల్లడించారు. ఏరియాలో కేటీకే -1 ఇంక్లైన్ లక్ష్యంలో 78శాతం, కేటికె -5 ఇంక్లైన్ 76శాతం, కేటికే6-707 శాతం, కేటికే8-69శాతం, కేటికే8(యుజీ)-73శాతం, కేటీకే ఓసి టు 120 శాతం, కేటికె ఓసి త్రీ 63శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని వివ రిం చారు. ఏప్రిల్ మాసం ఉత్పత్తి లక్ష్యం 3.85 లక్షల టన్నులుగా పేర్కొ న్నారు. ఈ సమావేశంలో కేటీకే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ జై వెంకటరమణ , కేటీకే ఓసీ త్రీ ప్రాజెక్టు ఆఫీసర్ బిక్ష మయ్య, ఎజిఎంఎస్ జోతి, డీజీఎం (సివిల్) రవికుమార్, డీజీఎం(ఫైనాన్స్) సురేఖ, డీజీఎం (వర్క్ షాప్) అరుణ్ ప్రసాద్, డీజీఎం (పర్సనల్) కావూరి మారుతి తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజలు,యువత, విద్యార్థులు బెట్టింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్‌లకు యువత దూరంగా ఉండాలన్నారు. ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

ఆర్టీసీ బస్సు అద్దాలు పగల కొట్టిన ఆకతాయి

డ్రైవర్, మహిళా కండక్టర్ పై దాడికి దిగిన వైనం

పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామంలో మంగళవారం ఓ ఆకతాయి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అద్దాలు పగలగొట్టి డ్రైవర్, మహిళ కండక్టర్ పై దాడికి దిగిన సంఘటన చోటుచేసుకుంది. ఆర్టీసీ డ్రైవర్ గజ్జల బిక్షపతి, కండక్టర్ సునీత తెలిపిన వివరాల ప్రకారం... పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ములుగు నుండి పరకాలకు ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తుంది. బస్సులో దాదాపు 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు గణపురం నుండి గాంధీనగర్ అతనితో పాటు మరో ఇద్దరిని ఎక్కించుకొని వెళ్తున్నాడు. దీంతో ఆర్టీసీ బస్సు బుర్రకాయలగూడెం రాగానే నరేష్ ఆయన బైకును బస్సు ముందు పెట్టాడు. ఆయన వద్ద ఉన్న కర్రతో బస్సు అద్దాలు పగలగొట్టాడు. దీంతో డ్రైవర్ బిక్షపతి అద్దాలు ఎందుకు పగలగొడుతున్నావ్ అంటూ బస్సు దిగగా కండక్టర్ సునీత కూడా బస్సు దిగింది. దీంతో నరేష్ డ్రైవర్ బిక్షపతి పై దాడికి దిగాడు. కండక్టర్ వీడియోలు తీస్తుండగా వీడియోలు ఎందుకు తీస్తున్నావ్ అంటూ బెదిరింపులకు గురి చేసినట్లు వారు తెలిపారు. అనంతరం బస్సులో ఉన్న ప్రయాణికులు దిగి నరేష్ ను మందలించారు. బస్సు అద్దాలు ఎందుకు పగలగొట్టావ్ అంటూ నిలదీశారు. అక్కడే ఉన్న నరేష్ తన ద్విచక్ర వాహనంపై పారిపోయాడు. ఈ విషయాన్ని డ్రైవర్ కండక్టర్ ఎస్సై రేఖ అశోక్‌కు సమాచారం అందించారు. దీంతో ఇద్దరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బస్సు అద్దాలు పగలగొట్టిన విషయాన్ని కండక్టర్ సునీత పరకాల డిపో డిఎం రవిచందర్‌కు ఫోన్ లో సమాచారం అందించారు. స్పందించిన డీఎం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రయాణికులను గమ్యానికి చేర్చాలని చెప్పడంతో మరొక బస్సు రాగానే కండక్టర్ డ్రైవర్ మరొక బస్సును ఆపి ప్రయాణికులను అందులో ఎక్కించారు. అనంతరం పరకాల ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్. బాబురావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



ప్రజలు, జెన్కో సురక్షతమే ముఖ్యం

- టీఎస్ జెన్కో సీఎండీ సందీప్ కుమార్ సుల్తానీయా

నవతెలంగాణ-మల్హర్‌రావు





ఇటు జెన్కో, అటు ప్రజల సురక్షతమే ముఖ్యమని టీఎస్ జెన్కో సీఎండీ సందీప్ సుల్తానీయా అన్నారు. మంగళవారం ఏఎమ్మార్ కంపెనీ సిఎండి మహేశ్వరరెడ్డితో కలిసి ఓసిపిని సందర్శించారు. ఓసీపీలోని వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి స్థితిగతులు, బొగ్గుతవ్వకాల్లో చేపడుతున్న రక్షణ చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలపై, ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం పట్ల ఏఎమ్మార్ అధికారులను అభినందించారు. డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్ల పరిస్థితులపై ఓసిపి డంపింగ్ యార్డు నుంచి వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ప్రస్తుతం ఓసిపిలో మట్టిని డంపింగ్ చేయడానికి అవసరమైన16 మీటర్లు ఉన్న డంపింగ్‌ను 90 మీటర్ల వరకు, బొగ్గు నిక్షేపాలు తీసి పూడ్చిన యార్డ్ నుంచి 30 మీటర్ల వరకు మట్టి డంపింగ్ కోసం అనుమతుల గురించి చర్చించినట్లుగా తెలుస్తుంది. కాపురం నుంచి చెల్పూర్ వరకు కన్వేయర్ బెల్టు నిర్మాణంలో భాగంగా కొంపల్లి భూ నిర్వాసితుల సమస్యలపై పరిశీలించారు. భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం అదనపు కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎమ్మార్ సిఈఓ డిఎల్ ఆర్కే ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు విశ్వనాథ రాజు, శ్రీధర్, కేటీపీపీ సీఈఓ ప్రకాష్, జెన్కో ఏజెంట్ జీవ కుమార్, జీఎం మోహన్‌రావు, ఏఎమ్మార్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి,జనరల్ మేనేజర్ కెఎస్ ఎన్ మూర్తి, పిఆర్ఓ మల్లేష్, డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జునరావు, కొయ్యుర్, మహాదేవపూర్, కాటారం ఎస్ఐలు, జెన్కో, ఏఎమ్మార్, రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

సురక్షితమైన ప్రాంతానికి తరలించాలి : భూ నిర్వాసితులు

మండల కేంద్రమైన తాడిచర్లలోని కాపురం ఓపెన్ కాస్ట్ బ్లాక్-1 గనికి 500 మీటర్ల డేంజర్ జోన్లో వున్న ఇండ్లను తీసికొని పరిహారం ఇస్తూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తూ సురక్షిత ప్రాంతానికి తరలించాలని సోమవారం టిఎస్ జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానీయాకు భూనిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. 2008లో ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితులకు జెన్కో అధికారులు ఇచ్చిన మాట తప్పారని తెలిపారు. డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లు, భూములు సేకరంచాలని పలుమార్లు జిల్లా కలెక్టర్, జెన్కో అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. 2024న ఓపెన్ కాస్ట్ బావి వద్ద భూనిర్వాసితులు ధర్నా చేపట్టిన నేపథ్యంలో కెటిపిపి చీఫ్ ఇంజనీర్ సిద్దయ్య నాలుగు నెలల్లో ఇండ్లు తీసుకొని,సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని మాట తప్పారని తెలిపారు. ఓపెన్ కాస్ట్. బాంబు పేలుళ్లతో ఇండ్లు నేలమట్టం కావడమే కాక బ్లాస్టింగ్ చేసిన తరువాత వస్తున్న కెమికల్ వల్ల భయానక వాతావరణం వలన వస్తున్న రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లను,భూములను సేకరించి, సురక్షితమైన ప్రాంతానికి తరలించి ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు దన్నపనేని అశోక్ రావు, తాండ్ర మల్లేష్, కేశారపు చెంద్రయ్య,రామిడి గట్టయ్య, ఇందారపు చెంద్రయ్య, రావుల అంజయ్య,ఆర్ని సత్యనారాయణ, మొగిలి(కెవడా), పాల్గొన్నారు.

కేటీపీపీని జెన్కో సీఎండీ సందర్శన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంను జన్కో సీఎండి. సందీప్ సుల్తానియా ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం మొదటి విడత 500 రెండో విడత 600 మెగావాట్ల విద్యుత్తు ప్లాంటును పరిశీలించారు. జెన్కో సిఎండిగా బాధ్యతలు చేపట్టిన అప్పటినుండి కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం రావడం మొదటిసారి. దీంతో కేటీపీపి అధికారులు సిఎండి రాక కోసం ఏర్పాట్లు భారీగా చేశారు. సోమవారం రాత్రి విద్యుత్తు కేంద్రం చేరుకున్న జెన్కో సీఎం డి రాత్రి ఇక్కడే బస చేశారు. అనంతరం మంగళవారం విద్యుత్ ప్లాంట్ ను పూర్తిగా పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేటీపీపికి మొదటిసారి సీఎండీగా బాధ్యతలు చేపట్టి రావడం పట్ల యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.



ముందస్తు అరెస్టులు దుర్మార్గపు చర్య : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు



ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఎల్ రవి అన్నారు. ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం బాలు అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిఎల్ రవి హాజరై మాట్లాడుతూ ప్రజాపాలనలో నిర్బంధాలు ఉండవని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ప్రజాపాలనలో ప్రజలకు విద్యార్థులకు గోడును వెలిబుచ్చే అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్ గద్దెనెక్కిందన్నారు. కానీ, గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను లాక్కునే ప్రయత్నం చేయగా దానిని విద్యార్థులు అడ్డుకుంటే అర్ధరాత్రికి రాత్రే విద్యార్థులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. విద్యార్థుల ఫోన్లు లాక్కొని విద్యార్థులను రిమాండ్ కు తరలించడం హేయమైన చర్య అని అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, యుగెంధర్ తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారుల ఆగడాలు అరికట్టాలి

- వామపక్ష, పార్టీల నేతల డిమాండ్

నవతెలంగాణ- ములుగు



భూ ఆక్రమణధారుల ఆగడాలను అరికట్టి, లింగాపూర్ వద్ద భూములలోని జామాయిల్ చెట్లను నరికిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకో వాలని వామపక్ష పార్టీల నేతల డిమాండ్ చేశారు. వెంకటాపూర్ మండలం లింగాపూర్ భూములను మంగళవారం వామపక్ష పార్టీల నేతలు సీపీఐ, సీపీఐ(ఎం) నేతలు తుమ్మల వెంకట్ రెడ్డి, తోట మల్లిఖార్జునరావు పరిశీలించి మాట్లాడారు. వెంకటాపూర్ శివారు లింగాపూర్ వద్ద గత నలభై సంవత్సరాలుగా సాగులో ఉన్న రైతుల పై దౌర్జన్యం చేస్తూ వారి భూములను స్వాధీనం చేసుకోవడానికి అనేక అరాచకాలు సృష్టిస్తున్నారని అన్నారు. సర్వే నంబర్ 18 64,18 65 లోని ఆరు ఎకరాల భూమిలోని జామాయిల్ చెట్లను నరికిన చింతల చరణ్, తైలం గౌతంసాగర్, తైలం నరేష్ సాగర్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2020 నుండి ఇక్కడ తమ తాతల పట్టా భూమి ఉన్నదని చెప్తూ కాస్తు కబ్జాలో ఉన్న రైతుల పై దౌర్జన్యాలు దాడులు చేయడం సరికాదన్నారు. వాస్తవ పట్టదారుల భూమిలోని 12 ఏళ్ల జమాల్ తోట ని అక్రమంగా నరికినట్టు ఆరోపించారు. లింగాపూర్ నుండి జవహర్ నగర్ వరకూ ఉమ్మడి సర్వే నిర్వహించి ఎంజాయ్మెంట్ లిస్ట్ ఆధారంగా ప్రతి రైతుకు హక్కులు కల్పించి కాస్తు కబ్జా లేని పట్టేదారుల పట్టాలు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యండి అంజాద్ పాష, ఎండీ గఫూర్, సీపీఐ ములుగు, వెంకటాపూర్ మండల కార్యదర్శులు, ముత్యాల రాజు, బండి నర్సయ్య, సీపీఐ నాయకులు భోడ రమేష్, మామిడి నటరాజ్,బాధిత రైతులు, కంకల మల్లమ్మ కంకల రమేష్,కొరిమి భూమిరెడ్డి, హద్దుల రైతులు,గుజ్జుల బాలక్రిష్ణ, బాధిత రైతులు రామిరెడ్డి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

చౌక ధరల దుకాణం -19లో సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పస్రా చౌక ధరల దుకాణం-19లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని డీలర్ సంధ్యారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నేటి నుండి ప్రారంభమైందని రేషన్ కార్డులోని ఒక్క వ్యక్తికి 6 కేజీల చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం వృధాగా పోయేయని, అరకొర ధరలకు అమ్ముకునే వారమని, ఇప్పుడు అలాంటి పరిస్థితి తలెత్తదని అన్నారు. ప్రభుత్వం ఇంత మంచి పథకాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటామని అన్నారు.

శీలం మేఘుకు గ్రూప్-1 ఫలితాల్లో 22 ర్యాంకు

- అభినందించిన కుటుంబ సభ్యులు

నవతెలంగాణ- ములుగు



ములుగు పట్టణానికి చెందిన శీలం రఘువీర్ శ్రీదేవిల కుమార్తె శీలం మేఘ గ్రూప్ 1 ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ 22, జోనల్ రాంక్ 12 సాధించి మంచి ప్రతిభ చాటడంతో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ములుగు పట్టణానికి చెందిన మాజీ ఎస్బిహెచ్ సెక్యూరిటీ గార్డ్ దివంగత శీలం పాపారావు, ములుగు గ్రామపంచాయతీ మాజీ ఈవో దివంగత చాతరాజు వెంకటేశ్వర్లు మనమరాలు శీలం మేఘ మంచి ప్రతిభ కనబరిచి ర్యాంక్ సాధించినందుకు ములుగు పట్టణ వాసులతోపాటు ప్రేమనగర్ గ్రామస్తులు అభినందిస్తున్నారు. మేఘ గ్రూప్ వన్ లో మంచి ర్యాంక్ సాధించి ఆ కుటుంబానికి ములుగు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందని అభినందనలు తెలుపుతున్నారు.

పారా ఏసియన్ త్రోబాల్ పోటీల్లో పలిమెల యువతి ప్రతిభ

నవతెలంగాణ-పలిమెల



మండలంలోని కావేరి జ్యోతి అతి నిరుపేద కుటుంబానికి చెందిన యువతి. కనీస రవాణా సౌకర్యాలకు కూడా లేక పోటీలో పాల్గొనడానికి డబ్బు లేని స్థితిలో ఉండేది. అయినా తను పట్టుదలతో పారా త్రోబాల్ పోటీల్లో నిలవాలని ఎలాగైనా గెలిచి గ్రామానికి మండలానికి జిల్లా రాష్ట్ర పేరు నిలబెట్టాలని చేసిన ప్రయ త్నంలో రాష్ట్రమే కాదు భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. కాగా తాజాగా త్రో బాల్ పోటీల్లో మార్చ్ నెల 28 నుండి 30 వరకు జరిగిన పోటీలలో మూడవ స్థానంలో నిలిచిన కావేరి జ్యోతిని పలువురు అభినందనలు తెలియజేశారు. ఒక కాలు పూర్తిగా లేకపోయినా ఆమె పట్టుదలతో పారా త్రో బాల్ గేమ్‌లో నిలిచి పలిమెల గ్రామ పేరు నిలబెడుతున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఇంత టితో ఆగకుండా ఇంకా ఎన్నో ప్రయత్నాలు చేసి మరెన్నో అవార్డులు గెలిచి భార త దేశ గౌరవాన్ని నిలబెడతానని నవతెలంగాణ పత్రికతో జ్యోతి అన్నారు.



ములుగు జిల్లా కళాకారుడు డాక్టర్ శ్యామల్‌నాయక్‌కు గౌరవ సత్కారం

- రంగస్థలం కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి
- నాటక సమాజ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు టి రామచంద్రరావు

నవతెలంగాణ- ములుగు

హైదరాబాద్ కేంద్రంగా 33 జిల్లాల రంగస్థల కళాకారుల సన్మాన కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు చిలపాక సదానందం అధ్యక్షతన ఘనంగా జరిగింది. రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమల్ల రామచంద్ర రావు, ఆకుల సదానందం, ప్రధాన కార్యదర్శి సాదు శ్యాంప్రసాద్ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల రంగస్థల, నాటక కళాకారులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో కళలను అభివృద్ధి పరచాలని, ప్రతి జిల్లా నుండి కార్యక్రమాలు జరపాలని అన్నారు. ఇట్టి కార్యక్రమాలకు జరిపే కళాకారులకు ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వాలని, సారధి కళాకారులలో రంగస్థలం కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇందిరమ్మ గ హ నిర్మాణాలు చేపట్టి కళాకారులకు అందజేయాలని అన్నారు. ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలలో రంగస్థల కళాకారులకు ప్రదర్శనలు చేసే అవకాశం కల్పించాలని కోరారు. లేక ద్వారా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు అందించగా ఆయన స్పందించి రంగస్థలం కళాకారులకు తగు సముచిత న్యాయం చేస్తానని తెలిపారని అన్నారు. అనంతరం ములుగు జిల్లా రంగస్థల కళాకారుడు(ఘంటసాల పాటల) ఆలాపకుడు డా.పోరిక శ్యామల్ నాయక్, బూసి కొండ రవీందర్, కళారంగ వ్యవస్థాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు బాలాజీ, వరంగల్ సదానంద చారి, శర్మతోపాటు తదితర కళాకారులు పాల్గొన్నారు.

మెలకువలు పాటించాలి

- ఎఫ్ఆర్ఓ అబ్దుల్ రహమాన్

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం



నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ పై ఫారెస్ట్ సిబ్బంది మెలకువలను పాటించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ రేంజ్ కార్యాల యానికి సమీపాన జాతీయ రహదారి పక్కన నూతనంగా ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఫాస్ట్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల నుండి ఫాస్ట్ ట్రాక్ కొనసాగు తున్నప్పటికీ సిబ్బందికి పూర్తిస్థాయిలోఅవగాహన పరిచారు. రాత్రి పగలు తేడా లేకుండా వాహనాలు వెళుతుంటాయని వాటిని పూర్తిస్థాయిలో గమనించాల న్నారు. 24గంటలకు ఇద్దరు చొప్పున బీట్ ఆఫీసర్లు విధులు నిర్వహించాల్సి ఉం టుందన్నారు. వాహనాల్లో ఏం తరలిస్తున్నారు అనేది కూడా ఫారెస్ట్ సిబ్బంది గమ నించాల్సి ఉంటుందన్నారు. అక్రమంగా స్మగ్లర్లు కలపను తరలించిన లేదా ఇతర వస్తువులను తరలించినా నిఘాపెట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

అలకనంద రాథోడ్‌కు ఉగాది పురస్కారం

నవతెలంగాణ-మల్హర్‌రావు



శ్రీ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం భూపాలపల్లి పట్టణం పుష్ప గ్రాండ్ వేదికగా రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య ప్రదర్శన పోటీలు నిర్వహించారు. మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వర్ధమాన నృ త్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ నృత్య ప్రదర్శన ప్రదర్శించి 2025 ఉగాది పురస్కారానికి ఎంపికైంది. ఉగాది పురస్కార వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతులమీదుగా నాట్యభవతి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అలకనంద రాథోడ్ రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారానికి ఎంపిక అవడం సంతోషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రముఖ హాస్య నటుడు ఆర్ఎస్ నంద, ఎస్ఎస్ఆర్ చైర్మన్ నాయినేని సంపత్ రావు, సిరికొండ తిరుపతిరావు, కార్యక్రమ కన్వీనర్ కె.సంజీవరావు,ప్రముఖ న్యా యవాది చల్లూరి మధు, కళాకారులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు 4బోర్‌బావులు మంజురు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో గత రెండు వారాలుగా నీటి ఎద్దడి నెలకొనడంతో ప్రభుత్వం డిఎంఎఫ్టి నిధుల ద్వారా గ్రామానికి నాలుగు బోరు బావులు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలోని పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణంలో పీఏసిఎస్ సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య బోర్ బావి తవ్వకానికి భూమిపూజ చేశారు. మిగిలిన మూడింటిని రేగడిపల్లి, గౌండ్లపల్లె, ఎర్రగట్టు చింత వద్ద ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్ర య్య, కుంట సది, సదానందం,ఆకుల శీను, మేనం సతీష్, రావుల ఆంజనే యులు, శంకర్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నిస్తే అరెస్టులా ?

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్



నవతెలంగాణ-జనగామ

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించినందుకు అరెస్టులు చేస్తారా అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని భూముల వేలంపాటను నిరసిస్తూ చేసే కార్యక్రమాలను అడ్డుకునేందుకు పోలీసులు ఎస్ఎఫ్ఐ విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేశారు. మంగళవారం జనగామ పోలీసులు ఎస్ఎఫ్ఐ విద్యార్థులైన దడిగ సందీప్‌తో పాటు గోడుగు రమేశ్, సాయి, మనీత్ రాజ్, దుర్గాప్రసాద్ లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత కొన్నిరోజులుగా యూనివర్సిటీకి చెందిన 400 కరాల భూమిని వేలం వెయ్యవద్దని, ఆ భూమిని యూనివర్సిటీ కోసమే కేటాయించిన భూమి అని వేలంపాటను రద్దు చేసుకోవాలని ఎస్ఎఫ్ఐతో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఖరి మార్చుకోవాలని రేవంత్‌రెడ్డి తక్షణం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండురోజుల క్రితం అక్కడున్న పోలీసులు అత్యుత్సాహంతో ప్రభుత్వ పోద్బలంతో విద్యార్థులపై లాఠీచార్జీలు, అక్రమ అరెస్టులు కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారనిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ఉదయంరాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ముందస్తు అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని ఖండించారు.

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ముఖ్య నాయకుల ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దారుణం అన్నా రు. రఘునాథ్‌పల్లి మండలం నుంచి జిల్లా ఉపాధ్యక్షులు లవ కుమార్, సందీప్ జఫర్గఢ్ మండలం నుంచి జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న బచ్చన్నపేట మండలం నుంచి మండల కార్యదర్శి మురళి పలు మండలాల నుంచి పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టులకు భయపడేది లేదన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని లేకుంటే విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటు...

బచ్చన్నపేట : ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటనీ సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు చేస్తున్న పోరాటానికి ముందస్తు అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగల మురళీకృష్ణలను అరెస్టు చేశారు.

నా బిడ్డను అన్యాయంగా చంపిండ్రు...

మావోయిస్టు రేణుక తల్లిదండ్రులు

నేడు కడవెండిలో రేణుక అంత్యక్రియలు

నవతెలంగాణ-దేవరుప్పుల



ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్ మావోయిస్టు మహిళా నేత గుమ్మడవెల్లి రేణుక అలియాస్ భాను అలియాస్ చేతు అలియాస్ సరస్వతి మృతి చెందగా నేడు మండలంలోని కడవెండి స్వగ్రామంలో అంత్యక్రియలు చేయనున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. కడవెండి గ్రామంలోని పెదనాన్న గుమ్మడవెల్లి లక్ష్మీనరసయ్య ఇంటి వద్ద రేణుక తల్లిదండ్రులు పెళ్లి సోమయ్య జయమ్మ కన్నీటి పర్యంతమవుతు మాట్లాడారు. నా బిడ్డ ఏం పాపం చేసిందని ఛత్తీస్‌గడ్ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని ప్రశ్నించారు. తాము ఉన్నత చదువులు చదివించామని, ఉద్యోగం చేస్తుందని అనుకున్నాము కానీ పార్టీలో చేరి ప్రజల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిందని తెలిపారు. తన బిడ్డ తప్పు చేస్తే అరెస్టు చేసి శిక్షించాలి కానీ, ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపే అధికారం ఎవరిచ్చారని మండిపడ్డారు. అడవి బిడ్డల కోసం ఆదివాసుల కోసం గత 25 ఏళ్లుగా ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడిందే తప్ప ఎవరికీ అన్యాయం చేసిన వ్యక్తి కాదని ఆవేదన వ్యక్తంచేశారు. తన బిడ్డ చూసి 23 ఏళ్లయిందని, ఇప్పటికైనా తన బిడ్డ ఇంటికి వస్తుంది అనుకున్నానే కానీ, విగతజీవిగా వస్తుందనుకోలేదన్నారు.

చేతు ఏనాడు తుపాకీ పట్టలేదు : గాదె ఇన్నయ్య, ఎన్‌టీపీ అధ్యక్షులు



దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో రేణుక ఇంటి వద్ద నవ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గాదే ఇన్నయ్య మాట్లాడుతూ రేణుక అలియాస్ చేతు అలియాస్ సర్వస్వతి ఎన్నో ఉన్నత చదువులు చదివి ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేసిందని తెలిపారు. నిత్యం ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా తన కలంతో ఎన్నో సాహిత్య కవితలు ప్రజలకు అందిస్తూ చైతన్యం చేశారని తప్ప, కానీ ఏనాడు పార్టీలో కూడా ఆయుధాన్ని పట్టలేదని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రేణుక అక్కడి గూడెంలో ఓ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా పట్టుకొని అక్కడినుండి వాహనంలో కొంత దూరం తీసుకెళ్లి కాల్చి చంపారని విమర్శించారు. పోలీసులు తీసిన ఫోటోలు చూస్తేనే అర్థమవుతుందని ఎదురు కాల్పుల్లో మృతిచెందితే రేణుక నుదిటిపై ఉన్న బొట్టు, చెవులకు ఉన్న దుద్దులు కూడా చెరిగి పోలేదన్నారు. ఇలాంటి బూటకపు ఎన్‌కౌంటర్లతో ప్రజలను అంతం చేసే అధికారం ప్రభుత్వాలకు ఎవరు ఇచ్చారని మండిపడ్డారు.

దండకారణ్యంలో ప్రజల మన్ననలు పొందిన నేత రేణుక : గాజర్ల అశోక్ కుమార్, మాజీ మావోయిస్టు నేత



ఛత్తీస్‌గడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల దండకారణ్యంలో ఆదివాసుల, సామాన్య ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకురాలుగా గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చేతు అలియాస్ సరస్వతి పేరు గడించారని మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్‌కుమార్ అన్నారు. రేణుక గొప్ప ప్రజాస్వామిక వాదిగా పరిశోధనత్మక వ్యాసాలతో, సాహిత్యాల తో కలంతో ప్రజలను చైతన్యపరిచేందుకు పోరాటం చేసిందని పేర్కొన్నారు. తాను సైతం జీవికే ప్రసాద్, రేణుకతో కలిసి పార్టీలో పని చేశానని తనతో ఉన్న సంబంధాలను గుర్తు చేశారు. ప్రజా నాయకురాలిగా తన జీవితాన్ని 25 సంవత్సరాల పాటు త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అన్నారు. బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న నరహంతకాన్ని ఖండిస్తున్నామన్నారు.

ఎంపి చామలను కలిసిన అభిగౌడ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా ఆర్టీఏ మెంబర్‌గా నియమితు లైన ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ మంగళవారం భువనగిరి ఎం.పి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన స్వగృహం లో కలిసి తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడు గుర్తి స్తుందన్నారు. వారందరిని కాపాడు కోవడంతో పాటు అవకాశాలు ఇవ్వడంలోనూ ముందుంటుందన్నారు. దాదాపు 15 ఏళ్లుగా ఓ స్టూడెంట్ లీడర్‌గా పార్టీలో పనిచేస్తున్న అభి గౌడ్‌ను పార్టీ హైకమాండ్ గుర్తించి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్‌గా అవకాశం ఇవ్వడం సంతోషకరమన్నారు.

ముత్తారంలో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని ముత్తారంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముత్తారం గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ముత్తారం గ్రామస్తులు గ్రామంలో త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రోడ్డు సౌకర్యం కల్పించాలని, ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి తెలిపారు. త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా
- ప్రజాఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపకుంటే పతనమే
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. ఆపాలని సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని, అక్రమంగా విద్యార్థినేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లే కార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థు లను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థినేతలపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. కాలుష్యం కోరల్లో హైదరాబాద్ మహానగరం చిక్కుకోకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే అరుదైన వృక్షాలను కొట్టివేయకుండా భవిష్యత్ తరాల కోసం కాపాడుకుందామన్నారు. మానవ సమాజం మనుగడకు ఉపయోగపడే ప్రకృతి- జీవవైవిధ్యాన్ని అర్థం చేసుకోలేని ప్రభుత్వ దమన కాండను ప్రతిఘటించాలని అన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలనే అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి, వెంటనే యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు, జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను నిరసిస్తూ నిర్వహించే కార్యక్రమం అనుకోవాలని జిల్లా వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సిపిఎం నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేస్తూ ప్రకటన చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని, సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య సింగారపు రమేష్, బొట్ల శేఖర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, భూక్య చందునాయక్, మునిగేల రమేష్, చిట్యాల సోమన్న, బిట్ల గణేష్, పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, పార్టీ పట్టణ మండల నాయకులు కల్యాణ లింగం, బాల్నే వెంకటమల్లయ్య, పాము శ్రీకాంత్, పి.కళ్యాణి, బి.ధర్మబిక్షంనాయక్, అజ్మీర సురేష్ నాయక్, ఏదునూరి మదర్, నరసింహస్వామి, లతాకుమారి, తాండ్ర ఆనందం, బ్లెస్సింగ్ టన్, పెద్దిసాయి, ప్రసన్న, భునాద్రి వెంకటాద్రి, సుధాకర్, గాడి శివలింగం, కచ్చగళ్ళ వెంకటేష్, మున్నీర్, నామాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యశ్వంతాపూర్ కాంగ్రెస్‌లో లుకలుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో హైదరాబాద్ - హనుమకొండ రహదారిలో ఉన్న యశ్వంతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీలో లుకలు కలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల వరకు పార్టీ గ్రామ శాఖలో అంతా ఏకవాక్య పరిపాలనగా సాగేది. ఏకాభిప్రాయమే కనిపించేది. అందుకే గ్రామంలో వరుసగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తులే గ్రామపంచాయతీలోను, స్థానిక సంస్థల్లోనూ ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన టి.రత్నారెడ్డి, ఆయన భార్య క్లెమెన్సా రెడ్డి గ్రామ సర్పంచులుగా ఎన్నికయ్యారు. అదే విధంగా మెరుగు బాలరాజు గౌడ్ సర్పంచగాను, ఆ తరువాత యశ్వంతా పూర్- చీటాకోడూర్ గ్రామాల ఎంపీటీసీగా గెలుపొందారు. తాజా మాజీ ఎంపీటీసీ అయిన మెరుగు బాలరాజు గౌడ్ ఒంటెద్దు పోకడల వల్ల తమకు అన్యాయం జరుగుతోందని సీనియర్ కార్యకర్తలు వాపోతున్నారు. ఇందిరమ్మ కమిటీలలో సభ్యుల నియామకం సందర్భంగా మెరుగు బాలరాజుగౌడ్ తన ఇష్టానుసారంగా వ్యవహరించి తన అనుయాయులకే పట్టం కట్టినట్లు వారు ఆరోపిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఆశీస్సులు తనకు పుష్కలంగా ఉన్నాయంటూ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు సందర్భంలో కూడా ప్రజాస్వామ్య బద్దంగాను, పారదర్శకంగాను వ్యవహరించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఆయన ఎంపీటీసీగా పోటీ చేసిన విషయం తెలిసిందే. 2014 ఎన్నికలలో మెరుగు బాలరాజు గౌడ్ ఓటమి చెందగా చీటకోడూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు. 2019లో రెండవసారి కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలవడంతో ప్రజలు కొంత సానుభూతిని వ్యక్తపరిచి గెలిపించారు.

అంతేగాకుండా యశ్వంతపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు మెరుగు బాలరాజు గౌడ్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన సంగతి విధితమే. అయితే ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ అధిష్టానానికి మెరుగు బాలరాజు గౌడ్ దగ్గర కావడంతో తమను పట్టించుకోవడం లేదననే అభిప్రాయం గ్రామ శ్రేణుల్లో వ్యక్తం అవుతుంది. రాబోయే గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను దష్టిలో పెట్టుకొని గ్రామ పార్టీలో నెలకొన్న లుకలుకలను పరిష్కరించుకొని, పార్టీ శ్రేణులను సమన్వయంతో ఏకతాటిపై తీసుక రావలసిన బాధ్యత మెరుగు బాలరాజు గౌడ్ పైనే ఉందని సీనియర్లు చెబుతున్నారు.

పేదలకు సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ సంకల్పం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి







నవతెలంగాణ-కొడకండ్ల

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏడు నూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నిరుపేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పంతో చేపట్టిన ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలో భాగంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఒకదాని తర్వాత ఒకటి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : సామాన్యులకు సన్న బియ్యం అందించడమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శాతాపురంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ధనికుల తరహాలో సామాన్యులకు సన్నబియ్యం భోజనం కడుపునిండా అందించాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టాడని తెలిపారు. నిరు పేదలు కూడా ఉన్న వారిలాగే సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలనే గొప్ప ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టిన సన్న బియ్యం పథకం చారిత్రాత్మకమని తెలిపారు. తమ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వమని, నిత్యం పేదల సంక్షేమం కోసం ఆలోచిస్తూ అభివద్ధి దిశగా రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు. రైతులు సన్న ధాన్యం సాగును పెంచేందుకు ప్రభుత్వం క్వింటాలకు 500 లను బోనస్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. 500 బోనస్తో రికార్డు స్థాయిలో సన్న రకం ధాన్యాన్ని రైతులు సాగు చేశారని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రారంభం దేశానికే ఆదర్శం అన్నారు. సన్న బియ్యం పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలకు నిలువ నీడ కల్పించాలని నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, మొదటి దశలో రాలేదని నిరుత్సాహపడరాదని, అర్హులైన పేదలందరికీ రెండవ దశలో తప్పనిసరిగా అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లతోపాటుగా ఈబీసీ సామాజిక వర్గాలకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. ఈ పథకాన్ని ఏప్రిల్ 14 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచు వీరమనేని యాకాంతరావు, జిల్లా కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి మదర్, మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కసిరబోయిన కష్ణమూర్తి, దేవస్థాన మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, నాయకులు పసులాది వెంకటేష్, డీలర్ ఏలూరి యాకన్న, బొందుకుల కొండయ్య, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ డైరెక్టర్ పసులాది యాకయ్యలతోపాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు హరీష్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అది మంచి నిర్ణయమని ప్రజల నుండి మంచి ఆదరణ ఉందని అన్నారు ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ముమ్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రాజేష్ ఖన్నా, లక్ష్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్, మండల యువ నాయకులు జిల్లా సందీప్,ఇజ్జగిరి రాములు, సురేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సబాదు నరసమ్మ, రమేష్ రెడ్డి, బాబు, సుధాకర్ రెడ్డి, సురేష్, రేషన్ డీలర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అత్యవసరాల్లో సంజీవినిలా ఊపిరి పోసేవాళ్లు

ప్రాణ రక్షణలో 108 అత్యవసర సేవలు...

24 గంటలు అత్యవసర సేవలోనే

ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ల వేతనాలు అంతంత మాత్రమే

నేడు అత్యవసర వైద్యసాంకేతిక నిపుణుల జాతీయ దినోత్సవం

నవతెలంగాణ-జనగామ



రోజురోజుకి ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఆ దిశగా అత్యవసర వైద్య సేవలు అందించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రమాదాలు జరిగిన వెంటనే మనకు గుర్తొచ్చేది 108 అంబులెన్స్ ఫోన్ కొడితే చాలు కుయ్..కుయ్ అంటూ 108 అంబులెన్స్ అత్యవసర సేవలు నిమిషాల్లో అందుబాటులో వాహనం ఉం టుంది. సరియైన సమయానికి కనీస అత్యవసర సేవలు అందుతే బ్రతికిన ప్రాణాలు అనేకం. అత్యవసర సేవలు అందక ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితిని గమనించిన నాటి సీఎం వైఎస్ఆర్ 2005లో 108 అంబులెన్స్ సేవలను ప్రవేశపెట్టారు. ఆనాటి నుండి నేటి వరకు జనగామ జిల్లాలో ఈ అత్యవసర సేవలు అందుతున్నాయి. అత్యవసర సమయాల్లో సంజీవినిలా ఊపిరి పోసేది 108 అంబులెన్స్ వైద్య సేవలు. ఈ 108 అత్యవసరం సేవల ద్వారా అనేకమంది ప్రాణాల నుండి బయటపడ్డ సంఘటనలు చాలా ఉన్నాయి. నేడు ఏప్రిల్ 2 జాతీయ ఇఎంటి ల దినోత్సవం. జనగామ జిల్లాలోని 12 మండలాలలో 11 వాహనాలు నిత్యం సేవలు అందిస్తున్నాయి. ఇందులో 22 మంది ఈఎంటీలు, ప్రత్యేక శిక్షణ పొంది, వాహనాల్లో ఉన్న అత్యాధునిక పరికరాలతో సేవలు అందిస్తున్నారు. ఈ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు ప్రతిరోజు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఈఎంటిలు గత 19 ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎమర్జెన్సీ సర్వీసులో క్షతగాత్రులకు అత్యవసర పరిస్థితులలో అందించాల్సిన వైద్యం చేసి దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిషన్ చేసి వెళ్తారు. ఈ ప్రమాదంలో తన ప్రాణాలను లెక్కచేయకుండా క్షతగాత్రుల ప్రాణాలు రక్షిస్తున్నారు. ఇలాంటి సర్వీస్ లో ఒక 108 అంబులెన్స్ సంస్థలో పనిచేసే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ మాత్రమే గర్వంగా చెబుతారు. అలాంటిది 108 ఎమర్జెన్సీ సర్వీస్ లో పనిచేసే ఘనత ఒక ఈఎంటి లదే అని చెప్పవచ్చు.

మూడు నెలల్లోనే 3750 ఎమర్జెన్సీ సేవలు ...

2025 జనవరి నుండి మూడు నెలల్లోనే జిల్లాలో 3750 ఎమర్జెన్సీ సేవలు అందించారు. జనవరి లో మొత్తం 1250 ఎమర్జెన్సీ లలో 120 ప్రెగ్నెన్సీ, 96 మంది రోడ్డు ప్రమాద బాధితులు, ఇంకా మిగిలిన వారు గుండెనొప్పి, శ్వాస సంబంధిత, పాముకాటు, రకరకాల రోగుల వారు ఉన్నారు. ఫిబ్రవరిలో 1120, కి గాను 110 మంది గర్భిణీలు, 118 రోడ్డు ప్రమాద బాధితులు, మిగిలిన వారు గుండెనొప్పి, శ్వాస సంబంధిత, పాముకాటు, రకరకాల రోగుల వారు ఉన్నారు. మార్చి నెల 1380 మంది లో 136 గర్భిణీలు, 125 రోడ్డు ప్రమాద బాధితులు కాగా మిగిలిన వారు గుండెనొప్పి, శ్వాస సంబంధిత, పాముకాటు, రకరకాల రోగుల వారు ఉన్నారు.

పనికి తగ్గ ఫలితం లేదు, కనీస వేతనాలు కరువు ....

నిత్యం అత్యవసర సేవలు అందించే వీరికి కనీస వేతనాలు కరువయ్యాయి. పనికి తగ్గ ఫలితం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు రూపంలో విధులు నిర్వహించే వీరి శ్రమ దోపిడికి గురవుతుందని చెప్పవచ్చు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు జూనియర్లకు రూ. 12వేల నుంచి రూ.30 వేల వరకు వేతనం ఇస్తున్నారు. రూ.20 వేలకు పైగా ముగ్గురికి మాత్రమే అందుతున్నాయి. మిగిలిన వారికి పనికి తగ్గ వేతనం అందడం లేదని చెప్పవచ్చు. పనిని గుర్తించి వేతనాలు పెంచాలని కోరుతున్నారు. అరకొర వేతనాలతో కూడా 108 అత్యవసర సేవలు అందించే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు తాము చేసే సేవల పట్ల వ్యక్తిగత సంతప్తి ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

వృత్తిలో సంతృప్తి ఉంది : రాజేంద్రప్రసాద్, ఈఎంటి చిల్పూర్



నేను అత్యవసర పరిస్థితుల్లో నిర్వహించే వృత్తిలో సంతృప్తి ఉంది. నేను గత 17 ఏళ్ల నుంచి 108 అంబులెన్స్ లో పనిచేస్తున్నాను. నా అనుభవంలో చాలామందిని రోడ్డు ప్ర మాద బాధితులను, పాయిజనింగ్ కేసులు ప్రెగ్నెన్సీ లాంటి ఎమర్జెన్సీ కేసులను చేయడం జరిగింది. మేము ఫోన్ చేసిన వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని వారికి ధైర్యం చెప్పి ప్రథమ చికిత్స చేసి హాస్పిటల్ కు తరలించడం జరుగుతుంది. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నప్పుడు పేషెంట్ ను ఎలాగైనా కాపాడాలని ఆతృత ఆలోచన మాకు ఉంటుంది.



ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం అదష్టం : రవీందర్, ఈఎంటి, జనగామ



నేను గత 15 ఏళ్లుగా 108 సంస్థ లో ఈఎంటిగా పనిచేస్తున్నాను. ఆపదలో ఉన్న వారికీ సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. అనేకమందికి ఎమర్జెన్సీలో సేవలు అందించాను ఎంతో సంతప్తిగా ఉంది.

పనిచేస్తూ చేయడం నా అదృష్టం : సీహెచ్.జగదీష్ : ఈఎంటి స్టేషన్ ఘనపుర్



నేను గత 18 సంవత్సరాల నుంచి ఈ సంస్థలో ఈఎంటిగా పనిచేస్తున్నాను. చాలా రకాల కేసులు చేశాను. ఈ సంస్థలో పనిచేస్తూ అత్యవసర సమయాల్లో అవసరమైన సేవలు అందించడం నాకు ఎంతో సంతప్తిని ఇస్తుంది. పనిచేస్తూ చేయడం నా అదష్టంగా భావిస్తున్నాను.

కనీస వేతనాలు అందించి 108 అంబులెన్స్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : రాపర్తి రాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు



అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించే వీరికి గుర్తింపు లేదు. ఉద్యోగులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలి. ప్రైవేటు ఉద్యోగులుగా పరిగణించే వీరిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి. పని ఒత్తిడి ద్వారానే తగ్గించాలి.

అత్యవసర సమయాల్లో సేవలందించే వీరికి ఈఎస్ఐపిఎఫ్ లాంటి సౌకర్యాలను ప్రభుత్వం అమలు చేయాల్సిన అవసరం ఉంది.

సీపీఐ(ఎం) నాయకుల ముందస్తు అరెస్ట్..

నవతెలంగాణ-బయ్యారం:

హెచ్‌సీయూ ప్రభుత్వ భూముల అమ్మకంపై సీపీఐ(ఎం) నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. పార్టీ నాయకులు మండా రాజన్న, అంగిరేకుల నాగేశ్వరరావు, వల్లాల వెంకన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. ఈ ముందస్తు అరెస్టును పార్టీ, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.



చేనేత కార్మికులను ఆదుకోవాలి..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య



నవతెలంగాణ-మరిపెడ

చేనేత కార్మికులను ఆదుకొని వారికి ఆర్థిక సాయం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో దుస్స బాబు తయారు చేస్తున్న నేత బట్టలను, చేనేత మగ్గాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం వీరయ్య మాట్లాడుతూ చేతివృత్తులు పడిపోవడంతో చేనేత కార్మికులు జీవన ఉపాధి కోల్పోయి, సూరత్, భీమండి ప్రాంతాలకు వలసలు వెళుతున్నాంన్నారు. మండలంలోని గుండెపుడి, అబ్బాయిపాలెం, బావోజి గూడెం, తదితర ప్రాంతాలలో ఉన్నారని వివరించారు. కులవృత్తిని కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ప్రభుత్వాలు చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అర్హత కలిగిన చేనేత కార్మికులందరికీ వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని, వయోపరిమితి చెందిన వారికి పెన్షన్స్ అందించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, అబ్బాయి పాలెం శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు జిన్నా లచ్చయ్య, నందిపాటి వెంకన్న, తాడూరి వీరింకులు, ఎర్ర వెంకన్న, తదితరులు ఉన్నారు.



లేబర్ కార్డులను రెన్యూవల్ చేసుకోవాలి..

- జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ

లేబర్ కార్డులు ఉన్న కార్మికులు ఐదు సంవత్సరాల కాలపరిమితి అయిపోతున్న సందర్భంగా వారం రోజుల ముందు ప్రతి కార్మికుడు రెన్యూవల్స్ చేయించుకోవాలని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం కామెండ్ల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది బిల్డింగ్ కార్మికులు ఉన్నారని తెలిపారు. కార్డుల కాలపరిమితి అయిపోయిన 11 లక్షల కార్డులు రెన్యూవల్స్ ఆగిపోయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఈ కార్డులన్నింటిని రెన్యూవల్స్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చిన నిధులను కార్మికులకే ఖర్చు పెట్టాలని, కార్డులను రెన్యూవల్ చేయకుండా ప్రభుత్వం మభ్యపెడుతుందని అట్టి నిధులను వేరే శాఖకు తరలించాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల కార్డులు అన్ని రెన్యూవల్ చేసి ఆదుకోవాలని కోరారు. ఈసమావేశంలో మండల నాయకులు కామెండ్ల వెంకన్న, సూరబోయిన భిక్షం, సుంకరి వెంకన్న, బల్లెం ఉప్పలయ్య, పోలపాక వెంకన్న, జినక సైదులు, వాసు, నాగరాజు, నవిల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

భూముల వేలం పాటను వెంటనే ఉప సంహరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సీయూ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని అమ్మడానికి నిరసిస్తూ మంగళవారం యూనివర్సిటీ గేటు ముందు జరిగే నిరసన ధర్నాకు సీపీఐ(ఎం) ఇచ్చిన పిలుపులో భాగంగా మహబూబాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సీయూలోని సర్వే నెంబర్ 25లోని సుమారు 400ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని నిర్వహించడం దారుణమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హెచ్‌సీయూ భూమి వేలం పాటను వెంటనే ఆపకపోతే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, పట్టణ కమిటీ సభ్యులు టూ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య హేమానాయక్, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బానోతు సింహాద్రి నాయక్‌లను మహబూబాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసారు.

భూముల వేలాన్ని వెంటనే ఆపాలి

- సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్ట్..

నవతెలంగాణ-తొర్రూర్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులను, ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని సోమవారం జరిగినటువంటి యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంపై పోలీసుల పైశాచికత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూముల వేలం ఆపి విద్యార్థి సంఘం నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారందరిని భేషరతుగా వెంటనే విడుదల చేయాలని, లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి కూడా వెనకాడమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమీర్, ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల అధ్యక్షులు కళ్యాణి ఆకాష్, మండల ఉపాధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..

- వామపక్ష నేతలు

నవతెలంగాణ-మరిపెడ

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా సంఘాలను వామపక్ష విద్యార్థి సంఘాలను అణిచివేయడం అప్రజాస్వామికమని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, సీపీఐ నాయకులు ఎండి రసీదులు అన్నారు. పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం పాటను ఆపాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుమని తెలియజేశారు. ఈసందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే భూముల విషయాన్ని వెనుక తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



పేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం









- ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

నవతెలంగాణ-గూడూరు

నిరుపేదలకు మూడు పూటలా సన్నబియ్యంతో తిండి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదల కుటుంబలకు వరం లాంటిదన్నారు. ప్రతి రేషన్ హోల్డర్‌కు 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. మండలంలో అన్ని రేషన్ షాపుల్లో 30,865 లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

- కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల పంపిణీ చేశారు. మండలంలో 146 మంది లబ్దిదారులకు రూ. 14,616,936 విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, గూడూరు తహసీల్దార్ శ్వేత, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వాంకుడోతు కొమ్మాలు నాయక్, మాధవ పెద్ది ప్రతిపరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నాయకులు చంటి స్వామి, మధు స్థానిక నాయకులు పాల్గొన్నారు

నెల్లికుదురు:

ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారునికి రేషన్ ద్వారా సన్నబియ్యం అందించి పేదలను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కోడి చింతల రాజుతో కలిసి పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యాన్ని పేదలకు అందించి వారికి కడుపునిండా భోజనం అందించి వారి కళ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు పాలించి కనీసం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా కాలయాపన చేశారు తప్ప పేద ప్రజలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రంగంలో అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండడం కోసమే పార్టీ అహర్నిశలు కషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సత్యబాల్‌రెడ్డి, బాలాజీ లక్ష్మారెడ్డి, వెంకటేష్, ప్రభాకర్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు, గ్రామపార్టీ అధ్యక్షులు జిల్లా, మండల, గ్రామ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకం కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా లబ్దిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమేనని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. బియ్యం సరఫరా విధానం, నాణ్యతపై లబ్దిదారుల అభిప్రాయాలు స్వీకరించి, అవసరమైన చోట్ల మెరుగుదల కోసం అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీసీఎస్‌సీవో కృష్ణవేణి, ఎమ్మార్వో దామోదర్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవ్ రెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేంద్రరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గ్రామ పెద్దల తదితరులు పాల్గొన్నారు.

డెస్క్:

సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. మండలంలోని పలువురికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఇనుగుర్తి టౌన్ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో చికిత్స పొందిన తర్వాత అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, మండల ప్రత్యేక అధికారిణి కృష్ణవేణి, పౌర సరఫరాల జిల్లా అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్, టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, బైరు అశోక్, చిన్నాల కట్టయ్య, ఒర్రె కవిత, జిల్లా, మండల నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ పాలనలో సన్న బియ్యం పంపిణీ..





- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం:

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం మండల కేంద్రంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా భోజనం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం రాష్ట్ర ప్రజలకు కలిగించే ప్రయోజనాలను ఎమ్మెల్యే వివరించారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని పారంభించిందన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఆర్‌డీవో కృష్ణవేణి, తహసిల్దార్ బి.విజయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు తగిరే సత్తిరెడ్డి, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, నిర్మల, రాసమల్ల నాగేశ్వరరావు, ఏనుగుల రాకేష్, బాబా, పగడాల శ్రీను, చెరుకుపల్లి నరసయ్య, వీరబోయిన సంపత్, సుమన్, నాగరాజు, నందగిరి భద్రయ్య, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద వాడికి సన్న బియ్యంతో కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా మండల కేంద్రం లోని రేషన్ షాపు లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించి మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం చొప్పున ఉచితంగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పంతో సన్న వడ్లు పండించేందుకు రైతులను ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 రూపాయల బోనస్ అందించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందజేస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి కార్డు దారుడు సద్వినియోగం చేసుకోవాలని అందుకు అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, డిప్యూటీ తహసీల్దార్ సంజీవ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, నాయకులు బి.నాగేశ్వరరావు, ఎస్.ప్రవీణ్‌కుమార్, చిలక బాబు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

పేద ప్రజల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల ఆకలి తీర్చడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రజలకు అందించేందుకు తొర్రూర్ మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో లబ్దిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నామని, అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. .రైతుల కష్టానికి సరైన గౌరవం కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈపథక ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేలా తనవంతు కషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, ధీకొండ మధు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు..





- చరిత్రలో నిలిచేలా సంక్షేమ పథకాల అమలు

పెద్దవంగర:

చరిత్రలో నిలిచేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం చిన్నవంగర గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కొంచెం ఆలస్యమైనా కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధృఢ సంకల్పంతో వాగ్దానాలన్నింటిని అమలు చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామన్నారు. పేదల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఈపథకం దోహదపడుతుందన్నారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ ఆర్డీవో గణేష్, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళీగౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు బానోతు గోపాల్ నాయక్, ముత్యాల పూర్ణచందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకనాటి రామకృష్ణారెడ్డి, దాసరి శ్రీనివాస్, బానోతు సీతారాంనాయక్, తోటకూరి శ్రీనివాస్, వేముల వెంకన్న, మెట్టు నగేష్, యాసారపు కృష్ణ, బీసు హరికృష్ణ, ఎరుకలి సమ్మయ్య, ఆవుల మహేష్, డీలర్ల సంఘం నాయకులు ఆంజనేయులు, రమేష్, సందీప్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళ కడుపులో శిశువు మృతి

- జీజీహెచ్ వైద్యుల నిర్లక్ష్యం
- జిల్లా కలెక్టర్ స్పందించాలని రాస్తారోకో

నవతెలంగాణ-మహబూబాబాద్



అర్ధరాత్రి పురిటినొప్పులతో ఆసుపత్రికి వచ్చిన గర్భవతిని నిర్లక్ష్యం చేసిన వైద్యుల మూలంగా కడుపులో శిశువు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మానుకోట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నెలకొంది. ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, డ్యూటీ డాక్టర్‌ల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం మానుకోట జీజీహెచ్ ముందు గిరిజన సంఘాలు, ఎల్‌హెచ్ పీఎస్ సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రమేష్ తెలిపిన కథనం ప్రకారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం శివారు బట్టు తండా కు చెందిన బానోతు జయశ్రీ గిరిజన పేద మహిళలకు దాదాపుగా ఏడు సంవత్సరాల తర్వాత అందితే అట్టి విషయంలో పురిటి నొప్పులు భరించలేక మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికు రాత్రి సమయం 11 గంటలకు తీసుకువస్తే డ్యూటీలో ఉన్న డాక్టర్ నిర్లక్ష్యం వహించి కేవలం ఏఎన్ఎంలతో ప్రథమ చికిత్స చేయించడం వలన రాత్రి మూడు గంటల వరకు కూడా డాక్టర్ ఆమెను చూడడానికి రాలేదన్నారు రాకపోవడంతో పురిటి నొప్పులు భరించలేక కడుపులో ఉన్న మగ బిడ్డ పసికందు మరణించడం జరిగిందన్నారు. ఇది జరిగి దాదాపు 12 గంటలు కావచ్చిన కూడా ఉదయం 11 గంటల సమ యంలో లంబాడి హక్కుల పోరాట సమితి తో పాటు సేవాలాల్ సేన కుల సంఘాలతో రోడ్డుపై బైఠా యించిన కూడా జిల్లా యంత్రాంగం స్పందించడం లేదన్నారు. గిరిజన పేద మహిళ కుటుంబానికి న్యాయం చేస్తూ బాధ్యులైన విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యులతో పాటు ఆసు పత్రిలో పనిచేస్తున్న సిబ్బందిని వెం టనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

భూమి అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్న సీపీఐ(ఎం) నాయకుల అరెస్టులు

నవతెలంగాణ-గార్ల:

హైదరాబాద్‌లోని హెచ్ సియూ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా సోమవారం సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈసందర్భంగా అరెస్టయిన జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రశ్నిస్తున్న వారిని అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు.భూమి అమ్మకం ప్రయత్నాలను మానుకొని, విద్యార్థుల మీద పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించి విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మండల కార్యదర్శి అలువాల సత్యవతి, వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి, ఎస్‌కే.మౌలానా, సంగు నాగరాజు తదితరులు ఉన్నారు.





నేడు ములుగు, మల్లంపల్లి మండల కేంద్రాల్లో

సన్న బియ్యం పంపిణీ

ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి సీతక్క

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎండి చాంద్ పాష

నవతెలంగాణ- ములుగు

ములుగు, మల్లంపల్లి మండల కేంద్రాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క నేడు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించన్నారని, విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి చాంద్ పా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లిలో భరత్ కుమారు పిలుపునిచ్చారు. మల్లంపల్లి మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, ఉదయం 10 గంటలకు ములుగు మండల కేంద్రంలోనీ షాప్ నెంబర్ 7 వద్ద మంత్రి సన్న బియ్యం పంపిణీ చేస్తారన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ,యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రాణ సమానులైన కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



ఆంజనేయ ఆలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హార్‌రావు

మండలంలోని మల్లారం గ్రామపరిదిలో ఉన్న శ్రీ శివ పంచాయతన సహిత భక్త ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో మల్లారం గ్రామ సబ్బండ వర్గాలు, గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా కోట సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా జాలిగాపు రాజయ్య ప్రధాన కార్యదర్శిగా రెవెళ్లి లింగయ్య,కోశాధికారిగా సాదుల రామ చంద్రం, సంయుక్త కార్యదర్శిగా మంతెన సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా లింగన్నపేట మురళి, మేచినేని ఆగరావు, భూక్య రాజు నాయక్,వేల్పుల రవి, బొమ్మకంటి మదుకర్, ఏరువాక ఓదెల్, చింతల మల్లేష్, గుండా నరేష్, దోమల వెంకటస్వామి, చల్లా వెంకటేష్, అటికెటి రమేష్, బొంగురాల సంతోష్, కొట్టూరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు అనంతరం చైర్మన్ ను సుగుణకర్ రావుతోపాటు పలువురు సన్మానించారు.

నష్టపోయిన మొక్కజొన్న రైతులకు అండగా నిలబడదాం : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా, వాజేడు, వెంకటాపురం మండలాల నష్టపోయిన మొక్కజొన్న రైతులకు అండగా నిలబడదమని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ తెలిపారు. హైదరాబాద్ గాంధీ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట అన్వేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర స్థాయి కిసాన్ కాంగ్రెస్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ములుగు జిల్లా నుండి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే నకిలీ విత్తనాల వలన పంట దిగుబడి లేక రైతన్న అప్పులపాలు అయ్యారని, విత్తనాల సంస్థలు మధ్యవర్తులను ప్రోత్సహించవద్దు అని సూచించారు. నిర్వహకుల నిర్వాకం వల్లనే మొక్కజోన్న రైతన్న మోసపోయాడని, వెంటనే విత్తన చట్టం అమలు చేసి విత్తన సంస్థలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సీతక్క కూడా ఇప్పటికే మొక్కజొన్న రైతులకు జరిగిన అన్యాయాన్ని తెలుసుకు న్నారని, రైతులను మోసం చేసిన వారిపె చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఘనంగా శ్రీపాద స్మారక జిల్లాస్థాయి

వాలీబాల్ టోర్నీ ప్రారంభం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జ్ఞాపకర్థం జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ విలాస్‌రావు ఆధ్వ ర్యంలో మంగళవారం టోర్నమెంట్ ఏర్పాటు చేయగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు హాజరై ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుండి (40)టీంలు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి. టీం సభ్యులకు జర్సీలు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమం టోర్నమెంట్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి యువనేత శ్రీపాద ట్రస్ట్ చెర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు పాల్గొని ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీంలకు బహుమతు లు ప్రదానం చేస్తారని విలాస్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అగో తు సుగుణ, మంథని డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మలహార్ మండల అధ్యక్షులు బడితల రాజయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ,యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కాం అశోక్, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు ఆశ్రర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇజ్జజ్, మాజీ కాళేశ్వరం దేవస్థాన చెర్మన్ వామన్‌రావు, కాటారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టుదలతో ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం

అంబటిపల్లి అప్పాజీపేట గ్రామాల నుండి భారత సరిహద్దుల్లోకి

యువతకు ఆదర్శం రాళ్ల బండి శివమణి ఐదు అంజి





నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మారుమూల గ్రామమైన అంబటిపల్లి గ్రామానికి చెందిన రాళ్ల బండి రాజయ్య, మాధవిదంపతుల కుమారుడు రాళ్ల బండి శివమణి, పలిమెల గ్రామపంచాయతీ పరిధి అప్పాజీపేట గ్రామానికి చెందిన ఐదు అంజి ఇటీవల ప్రకటించిన అగ్నివీర్ ఆర్మీ ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఆర్మీ జనరల్ డ్యూటీ క్యాటగిరిలో ఎంపికయ్యారు. శివమణి ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. శివమణి తల్లిదండ్రులది ఒక నిరుపేద కుటుంబం. తండ్రి రాజయ్య లారీ డ్రైవర్. తల్లి మాధవి కూలీ పనికి వెళుతూ కుటుంబ పోషణ నడిపించేది. తల్లిదండ్రుల కష్టాన్ని చూసిన శివమణి ఆర్మీలో ఉద్యోగం సాధించాలనే తపనతో కష్టపడుతూ మూడుసార్లు ఓటమి ఎదురైన నాలుగవ ప్రయత్నంలో విజయం సాధించి ఆర్మీలో ఉద్యోగం పొందాడు. నేడు ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలిచాడు. తమ కష్టానికి ప్రతిఫలం దక్కిందని శివమణి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆర్మీలో ఉద్యోగం సాధించిన శివమణి నీ గ్రామస్తులు, బంధువులు, మిత్రులు హర్షం అభినందించారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టు హేయమైన చర్య

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్

నవతెలంగాణ- ములుగు

తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏఐఎస్ఎఫ్ ఎటువంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయినా రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని, దీనిని తాము ఖండిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను అమ్మడం రాష్ట్ర ప్రభుత్వం సరికాదని వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల నాయకులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తే అక్రమంగా దాడి చేసి కొట్టడం సరికాదని అన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం సరికాదని. విద్యార్థులపై జరుగుతున్న దాడులను వెనక్కి తీసుకొని సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి అప్పగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

నేడు రాపల్లికోటలో జై బాపు, జై భీమ్, జై సమిధన్

నవతెలంగాణ-మహదేవపూర్

నేడు మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో మధ్యాహ్నం 2:30గంటలకు జై బాపు, జై భీమ్, జై సమిధన్ కార్యక్రమం ఉంటుందని, ముఖ్య అతిథులుగా తెలంగాణ ఐటీ,ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరవుతున్నారని, విజయవంతం చేయాలని ట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు భూబాధితులతో గ్రామసభ

గ్రామ పంచాయతీ అధికారి అంజలి రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని చిన్న కాళేశ్వరం కాలువల నిర్మాణంలో భూములు కోల్పోతున్న సూరారం రైతులతో నేడు గ్రామసభ నిర్వహి స్తున్నట్టు గ్రామ పంచాయతీ అధికారి అంజలి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఇప్పటికే రైతులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, రైతులందరూ గ్రామసభకు వచ్చి సహకరించాలని కోరారు.



భూముల పరిరక్షణ బాధ్యత పట్టని పాలక ప్రభుత్వాలు

ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-మల్హార్‌రావు

విశ్వవిద్యాలయాల భూముల పరిరక్షణ బాధ్యతను పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని యువైఏప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్, తెలంగాణ ప్రజాప్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,రైతు నాయకుడు బుర్రి కుమారస్వామి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు దేశంలో ప్రజాస్వామిక ఉద్యమాలన్నింటికి తోడుగా నిలిచింది ప్రభుత్వ విశ్వవిద్యాలయాలేనని, ప్రశ్నించే గొంతుకలను నిలువరించేందుకే పాలక ప్రభుత్వాలు విద్యా సంస్థల, యూనివర్సిటీలను ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపడం దారుణమన్నారు. అందులో భాగంగానే హైదరాబాదు లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్ సి యు) కు చెందిన 400 ఎకరాల భూమిని టిజిఐఐఐసకి రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఉద్యమించిన విద్యార్థిని, విద్యార్థులపై దాడి చేయడం, అక్రమంగా నిర్బందించడం నిత్యకృత్యమైందన్నారు. విశ్వ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని కేవలం విద్యారంగ అభివృద్ధికి, పురోగతికి, పరిశోధనలకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఇప్పుడు టిజిఐఐసికి ఇచ్చిన 400 ఎకరాల భూమిని, వివిధ ప్రైవేట్ కంపెనీలకు కేటాయించారని తెలిపారు. ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగులతో, అరకొర వసతులతో అల్లాడుతున్న విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించకుండా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. వందలాదిమంది బోధన, బోధనేతర సిబ్బంది మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని అన్నారు. హెచ్సియు భూముల వేలం ఉపసంహరించుకోవాలన్నారు.

నేషనల్ సోషల్ మీడియా కన్వీనర్‌గా డాక్టర్ రణధీర్ రెడ్డి నియామకం

నవతెలంగాణ-గూడూరు



రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలో తెలంగాణ రాష్ట్రం నుండి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతా నాగారం గ్రామవాసి డాక్టర్ రాగిడి రణధీర్ రెడ్డి నేషనల్ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమిస్తూ రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ నేషనల్ కన్వీనర్ వల్లపు వెంగల్ రెడ్డి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి చేతులమీదుగా అందజేశారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు పక్క రాష్ట్రాలు అయిన తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో సంస్థ కార్యకలాపాలను చేసే ఆలోచనలతో నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. తన మీద నమ్మకం, నేను చేసిన కృషిని గుర్తించి దేశ స్థాయిలో ఈసంస్థ కోసం పని చేసేలా నన్ను ప్రోత్సహించిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ నేషనల్ కన్వీనర్ వల్లపు వెంగల్‌రెడ్డి, రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేందర్‌రెడ్డి, డాక్టర్ రాగిడి రణధీర్‌రెడ్డి లతకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్

విద్యార్థి సంఘాల నాయకుల పోరాటం న్యాయమే

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రంలో వామపక్షాల నాయకులు అరెస్టు అ ప్రజాస్వామ్యమని, భూ రక్షణ కోసం విద్యార్థి సంఘాల నాయకులు పోరాటం న్యాయ మేనని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పాపారావు, వామ పక్ష పార్టీల నాయకులు అన్నారు. ప్రగతి భవన్ కంచ తొలగించాము, అడ్డుగోడలు బద్దలు కొట్టాం, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏడవ గ్యారెంటీగా అమలు చేస్తాం, అన్న ప్రభుత్వ పెద్దల మాటలు, ఏమయ్యాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములు, అటవీని చదును చేస్తుంటే అడ్డుకుంటున్నా విద్యార్థి సంఘ నాయకులను అరెస్టులు చేశారు. వాటిని ఖండిస్తూ వామపక్ష పార్టీలు, మద్దతు ప్రకటించాయి, ప్రజాస్వామికవాదులు ఖండించాలి, హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం విద్యార్థి సంఘాల నాయకుల పోరాటం న్యాయసమ్మతమైనదని, ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలి. కేసముద్రం పోలీసులు వామపక్షపార్టీల నాయకులు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్తినేని. పాపారావు, ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బట్టు నాగేశ్వరరావులను అరెస్టు చేశారు. అరెస్టులను ప్రజాస్వామికవాదులు ఖండించాలన్నారు.

కిరాతకంగా హెల్త్ సూపర్‌వైజర్ హత్య

నవతెలంగాణ-మహబూబాబాద్



మసక మసక చీకట్లు సూర్యుడు ఉదయించలేదు. మంచు కురుస్తున్న వేళ రహదారి పక్కన పడి ఉన్న ద్విచక్ర వాహనం. రోడ్డుకు కొద్ది దూరంలో మిరప తోటలో మృతదేహం. ఈదృశ్యం మహబూబాబాద్ మున్సిపాలిటీ శనిగపురం గ్రామ శివారులోని భజన తండా సమీపంలో మహబూబాబాద్- తొర్రూర్ రహదారిపై మంగళవారం ఉదయం కనిపించింది. ఇది చూసిన రైతులు వెంటనే పోలీసులుకు సమాచారం అందించారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దీపిక సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ సందర్శించారు. ఎస్సై కథనం ప్రకారం భద్రాచలంకు చెందిన టి.పార్థసారథి 42 హెల్త్ సూపర్‌వైజర్ మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండల కేంద్రంలో ఉన్న జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున భద్రాచలం నుంచి దంతాలపల్లికి తన ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళు న్నాడు మార్గ మధ్యలో భజన తండా దాటిన తర్వాత దుండగులు దారి కాచి గొడ్డళ్లతో దాడి చేశారు. ద్విచక్ర వాహనంపై నుంచి పడిపోయిన దుండగుడు భయంతో సమీపంలో ఉన్న మిరప తోటలోకి పారి పోయే ప్రయత్నం చేశారు. దుండగులు గొడ్డళ్లతో వెంటపడి తలపై నరికి చంపివేశారు. ఈ ఘటనలో పార్థసారథి అక్కడికక్కడే మృతి చెందారు. హత్యకు గల కారణాలు తెలియ రాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం డాగ్స్ స్క్వాడ్‌తో వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మానుకోట జీజీహెచ్‌కు తరలించారు.

అక్రమ అరెస్టులు చేయడం సరైంది కాదు

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రజా పాలన లో కూడా అక్రమ అరెస్టులు పోలీసులతో కాంగ్రెస్ పార్టీ చేయించడం సరైంది కాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, ఆ పార్టీ సీనియర్ మండల నాయకుడు బాబు గౌడ్‌లు తెలిపారు. మంగళవారం పోలీసులు అరెస్టు అక్రమ అరెస్టు చేసే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అక్రమంగా అమ్ముకోవాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటనికి వెళ్లకుండా సీపీఐ(ఎం) పార్టీ నాయకులను మంగళవారం నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందని, ఇది సరైంది కాదని, ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

వర్ధన్నపేట కాంగ్రెస్‌లో.. వర్గ పోరు..!

వ్యక్తిగత దూషణలకు దిగిన నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేట మండలం అన్ని పార్టీలకు చెప్పుకోదగిన పుట్టినిల్లు. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆపార్టీలో కుమ్ములాటలున్నా పెద్దగా ఒరిగేదేమీ ఉండదు. అధికార కాంగ్రెస్ పార్టీలో నాయకుల్లో కొమ్ములాటలు ఉంటే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముందుగా మండల నాయకులు కుమ్ములాట మొదలై వర్గ పోరు బట్టబయలైంది. కొన్ని రోజులుగా ఎవరికి వారే నాయకులుగా చలామణి అవుతూ కిందిస్థాయి కార్యకర్తలకు అందుబాటులో ఉండడం వదిలేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడం వదిలేసి వారికి వారే నాయకులు అన్నట్లుగా వర్ధన్నపేట మండలంలో ఎక్కడా లేని విధంగా విచిత్రంగా ఉందని పార్టీ సీనియర్ నేతలు వాపోతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కేఈఆర్ నాగరాజు పార్టీ నాయకులతో మాట్లాడి కిందిస్థాయి



కార్యకర్తలను కలుపుకొని పోయే విధంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించేలా ప్రణాళిక చేపట్టి ఎమ్మెల్యే చొరవ తీసుకోకపోతే నాయకుల మధ్య మరింత వర్గ పోరు పెరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. అన్ని గ్రామాల కార్యకర్తలను గుర్తించి సీనియర్ నాయకులను కలుపుకొని ప్రతి కార్యకర్త కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూనే ప్రభుత్వ కార్యక్రమాలు వివరించే విధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవాలని, నాయకులను నమ్ముకుంటే కార్యకర్తలకు గుర్తింపు దక్కడం లేదని ఒకపక్క కార్యకర్తలు ఆవేదన చెందుతుండగా మరోపక్క మండల నాయకులు వర్గ పోరుగా వ్యక్తిగత దూషణలతో గొడవలకు పాల్పడుతుండడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవేదన చెందుతున్నారు. పార్టీలో వర్గ పోరుతో కార్యకర్తలు తాము ఎవరితో ఉంటే మాకు ఎలాంటి నష్టం సంభవిస్తుందో అనే అయోమయానికి గురవుతున్నారు. ఎమ్మెల్యే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి వచ్చే ముందు ఓ నాయకుడు డీజేతో ఊరేగింపుగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వివరించే డీజే పాటలతో వేదిక వద్దకు వాహనం వస్తుండగా ఆ డీజే వాహనానికి సంబంధం లేని వ్యక్తులు తమకు తెలియకుండా డీజే పెట్టారని నేపంతో వారికి మనస్పర్ధలు ఏర్పడ్డాయి. మరో కారణం ఫ్లెక్సీలో మండల నాయకులు ఫోటో లేదని కొందరికి కొందరు మాత్రమే సపోర్ట్ చేస్తున్నారని రెండు వర్గాలుగా ఏర్పడి గొడవకు దారితీసినట్లు కార్యకర్తలు వాపోతున్నారు. ఎప్పటినుండో ఇలాంటి వర్గ పోరు లోలోన మసులుతుందని, ఎమ్మెల్యే పట్టించుకొని గొడవలు లేకుండా అంతా ఒకటే అనే కార్యకర్తల తీరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, ఎమ్మెల్యే పట్టించుకుంటేనే సాధ్యమవుతుందని ఇలాగే వదిలేస్తే కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో అసహనానికి లోనై కాంగ్రెస్ చేయి జారే ప్రమాదం ఉందని, తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు.

భారత వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రవణ్ కుమార్ ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ



భారత వినియోగదారుల సమాఖ్య కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ఎంపిక య్యారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమంతో మమేకమై వినియోగదారుల మండలిలో, పౌర సరఫరాల విభాగానికి సంబంధించిన ప్రభుత్వ కమిటీల్లో శ్రవణ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1994లో వినియో గదారుల సాధారణ కార్యకర్తగా మొదలైన శ్రవణ్ ప్రస్థానంలో నెక్కొండ వినియోగదారుల మండలిని ఏర్పాటు చేసి మండల, వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పదేళ్లకు పైగా బాధ్యతలు నిర్వర్తి ంచారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగారు. ప్రస్తుతం వినియోగ దారుల మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రవణ్ కుమార్ కు జాతీయ నాయకత్వం సీసీఐలో చోటు కల్పించి రాష్ట్ర ఉపా ధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ అడ్వయిజరీ కమిటీ, ప్రైస్ మానిటరింగ్ కమిటీలలో పనిచేసిన శ్రవణ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నూతనంగా తనకు అప్పగించిన ఈబాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, తన నియామకానికి సహకరించిన సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీసీఐ పూర్వ అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్, తనను ఎంపిక చేసిన సీసీఐ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ అనంతశర్మ, జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండే, డైరెక్టర్ కైలాష్ లకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెరుగు రమేష్ నియామకం

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హనుమకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన మెరుగు రమేష్ నియమితులయ్యారు. ఈసందర్భంగా హైదరాబాద్ నేషనల్ హ్యూమన్ రైట్స్ బషీర్‌బాగ్ కార్యాలయంలో మెరుగు రమేష్‌కు నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా రమేష్‌ను హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ కె.అనిల్ కుమార్ అభినందించారు. ఈసందర్భంగా మెరుగు రమేష్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, నేషనల్ హ్యూమన్ బీయింగ్ ప్రెసిడెంట్ అంజలి, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్ చైర్మన్ కె.అనిల్ కుమాంలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులపై ప్రభుత్వ దాడిని ఖండించాలి

న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు అన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో బాలరాజు మాట్లాడుతూ కేసీఆర్ బాటలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పయణిస్తున్నారని, యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఉద్యమిస్తుంటే వారిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. సెంట్రల్ యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున గవర్నర్ జోక్యం చేసుకొని భూములను రక్షించాలని బాలరాజు డిమాండ్ చేశారు.



గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..

32 కిలోల గంజాయి స్వాధీనం.

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రంలో పోలీసులు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని గంజాయిని స్వాధీనపరుచుకున్నట్లు వర్ధన్నపేట సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సీఐ కె.శ్రీనివాసరావు పోలీసు స్టేషన్‌లో నిందితుల వివరాలను వెల్లడించారు. ఉదయం 8 గంటల సమయంలో విశ్వసనీయ సమాచార ప్రకారం వర్ధన్నపేట బస్టాండ్ వద్ద తనిఖీ చేస్తుండగా అనుమానం కలిగిన ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయంగా వారి వద్ద గంజాయి లభ్యమైందన్నారు. సామ్సంగ్ దళ బెహరా ఆదివాసి, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం తో పాటు మార్తో రహేతో గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రంకు చెందిన ఇద్దరూ గంజాయి తీసుకొని వర్ధన్నపేట బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురు చూస్తున్న క్రమంలో పట్టుకున్నాట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద 32.750 కేజీల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నేరస్థులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై భూక్య చందర్, రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
హనుమకొండ
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

ప్రమాదవశాత్తు పడిపోయి ప్రైవేట్ లెక్చరర్ మృతి

నవతెలంగాణ-పాలకుర్తి

నీటి సంపు వద్ద సోమవారం అర్ధరాత్రి కాలుజారి ప్రైవేటు లెక్చరర్ మృతి చెందిన సంఘటన మండలంలోని వావిలాలలో చోటుచేసుకుంది. ఎస్ఐ దూలం పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వావిలాల గ్రామానికి చెందిన దొంగరి అశోక్ (42) వృత్తిరీత్యా ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. అశోక్ తన స్వగ్రామం వావిలాల గత రెండు రోజుల క్రితం వెళ్ళాడని తెలిపారు. మధ్య రాత్రి ఆరు బయట వెళ్లేందుకు ప్రయ త్నించగా ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపు వద్ద కాలుజారి పడటంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య హారికతో పాటు ఇద్దరు సంతానం. మృతుడి సతీమణి హారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మ ని తెలిపారు.

సన్న బియ్యం పంపిణీ క్రెడిట్ కేంద్రానిదే

ఎల్కతుర్తి : సన్నబియ్యం పంపిణీలో క్రెడిట్ కేంద్రానిది, గొప్పలు రాష్ట్రానిదనీ బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉగాదితర్వాత ప్రజలకు సన్న బియ్యం పం పిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్, కంచర్ల శంకరయ్య, ముశ్కే వెంకటేష్ యాద వ్, కిష్ట య్య, ఆడెపు శ్రీవర్ధన్, చిదురాలవెంకటేశ్, ఎన్.అశోక్,రమేష్, ఈ.రాజు, మల్లయ్య, కుమారస్వామి, శ్యాంసింగ్, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

నిషేధిత అంబార్ విక్రయదారుడు అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన అంబార్ ప్యాకెట్లు అక్రమంగా విక్రయి స్తున్న దుకాణ దారున్ని ఆత్మకూరు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం స్థాని క పోలీసులు మండలంలోని నీరుకుల్ల, పెంచికలపేట గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నీరుకుల్ల గ్రామంలోని బిట్ల ప్రదీప్ అను దుకాణదారుడు ప్రభుత్వం నిషేధించిన అంబార్ ప్యాకెట్లు విక్రయిస్తున్నడన్న పక్కా సమాచారంతో మంగళవారం పోలీసులు దుకాణంలో తనిఖీ నిర్వహించగా రూ.3 వేల విలువగల అంబర్ ప్యాకెట్లు ను స్వాధీనం చేసుకొని ప్రదీప్ ను అరెస్టు చేసి అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన తంబాకు, గుట్కా, నాటు సారా ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

డాక్టర్ కనకరాజుకు కురుమ సంఘం సన్మానం

నవతెలంగాణ-బచ్చన్నపేట



డాక్టరేట్ అందుకున్న కనకరాజును సన్మానించిన బచ్చన్నపేట మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు మ్యాకల రమేష్ ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ రావడం పై హర్షం వ్యక్తంచేసి ఘనంగా సత్కరించిన మండల కురుమ యూత్ ఉపాధ్యక్షులు, బండారి అశోక్ మండల కురుమ యూత్ ఉపాధ్యక్షులు కురుమ సంక్షేమ సంఘం చిన్నరామన్ చర్ల కమిటీ సభ్యులు కురుమ కులస్తులు పెద్దకురుమ బండ మల్లేశం,నక్క కనకయ్య మల్గ కర్ణాకర్ మరియు మంత్రి కరుణాకర్గుండ మల్లేశం గుండ సిద్దులులిశాలువా కప్పి కురుమ సంక్షేమ సంఘంఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్గ సిద్దులు, కర్రే పర్వతాలు, అచ్చిన సిద్ది రాములు, మల్గ అయిలయ్య, కొత్త అయిలయ్య,గుండ వెంకటేష్ , సానిక భాస్కర్, కుండి సిద్దులు అచ్చిన మల్లేశం, సానిక ఎల్లయ్య గుండ రాజయ్య, మల్గ చంద్రయ్య ,గుండ నర్సింహులు, బాల మల్లయ్య , కర్రే బాలకష్ణ,జెట్ట వెంకటయ్య, గౌడయ్య, అయిలయ్య , మల్లయ్య, సాయిలు, నర్సయ్య, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలి



- **ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

నవతెలంగాణ-సుబేదారి

ప్రాథమిక పాఠశాలలో తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన హనుమకొండ, వరంగల్ రెండు జిల్లాల విస్తత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి హనుమకొండ , వరంగల్ రెండు జిల్లాల అధ్యక్షులు సిహెచ్.రవీందర్ రాజు, తాటికాయల కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నమాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగానికి ప్రాథమికస్థాయి పునాదిరాయి అని దాన్ని బలోపేతం చేయాలంటే కచ్చితంగా ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం మార్పులు చేయాలన్నారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న ఐదు విడతలకరువుభత్యాలు వెంటనే విడుదల చేయాలన్నారు. పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలన్నారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు రెండు సంవత్సరాలు పిఆర్సి నష్టపోయారన్నారు. అలాగే ఉద్యోగ ,ఉపాధ్యాయులకు రిటైర్డ్ ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు .ఈ సమావేశానికి మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, అలాగే పెండింగ్లో ఉన్న మల్టీజోన్ -1, మల్టీజోన్-2 ప్రధానోపాధ్యాయ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభించే నాటికి విద్యార్థులందరికీ యూనిఫార్మ్, పుస్తకాలు సకాలంలో అందజేయాలని అన్నారు .పాఠశాలల నిర్వహణకు పాఠశాలల నిర్వహణ గ్రాంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు . ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఉప విద్యాశాఖ అధికారులు, డైట్ లెక్చరర్లు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే .సోమశేఖర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తలపెట్టిన యుపిఎస్ ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్ ,జూనియర్ లెక్చరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వసకుల శ్రీనివాస్ ,డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సంజీవయ్య, పత్రికా సంపాదక వర్గ సభ్యురాలు ఏ. విద్యా దేవి, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్.సదానంద్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు పెండెం రాజు, సి.సుజన్ ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షులు మైకిరి దామోదర్, అజ్మీరా రాజారాం, ఎస్.జ్యోతి, వరంగల్ జిల్లా కోశాధికారి రవూఫ్, జిల్లా కార్యదర్శులు సిహెచ్.లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, కే.మోజెస్, శశిధర్ రెడ్డి, పి.చంద్రయ్య , గుండు కర్ణాకర్, కుమారస్వామి,రమేష్,మెరుగు ప్రసన్నానంద్, కే.సదానందం , జి.భాస్కర రావు, బి.వెంకటేశ్వరరావు, నామోజు శ్రీనివాస్, పాక శ్రీనివాస్, టి. లింగమూర్తి, కే.రవీందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లుగా ఆసరా కోసం ఎదురు చూస్తున్న ఆశావహులు

పాత పెన్షన్ పెంపులేదు ...కొత్త పెన్షన్ ఊసు ఎత్తని సర్కారు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గతంలో పది సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల పేరెత్తకుండానే కాలం వెల్ల దీసింది. 2018లో రెండవసారి అధికారంలోకి వచ్చేముందు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆసరా పెన్షన్ పొందే వయసు అర్హతను 60 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. పెన్షన్ కు వయస్సు ప్రమాణీకం ఓటర్ ఐడి లో ఉన్న వయసు ధ్రువీకరణగా పరిగణిస్తామని చెప్పింది . అప్పటికే వివిధ రకాల పెన్షన్ పొందుతున్న వారి సంఖ్య దాదాపు 6000గా ఉండెను. పెన్షన్ అర్హతకు తగ్గించిన వయసు ప్రకారం ఎనిమిది వేల మంది కొత్త పెన్షన్ దారులు ఉంటారని అప్పుడున్న

అనధికార లెక్కల ప్రకారమే తేలింది.

గ్రామీణ ప్రాంతంలో వయసు ఉడిగిన పెద్దలకు ఆసరా పెన్షన్ అనేది పెద్దదిక్కుగా ఉంటుంది. ఇదే సమయంలో ఎదిగిన పిల్లలు దూర ప్రాంతాలలో నివసించడం వల్ల కూడా పేద కుటుంబాలలో ఉన్న పెద్దలకు ఆసరా పెన్షన్ అనేది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోగా కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా క్రొత్త పెన్షన్ ఉసేత్తగా లేకపోవడం విచారకరం. ప్రస్తుతము మండలంలో అమలవుతున్న పెన్షన్లు గీత , నేత, వితంతువు, ఒంటరి మహిళలు, వికలాంగులు ,వయోవద్ధులవి కలిపి మొత్తం దాదాపు 8 వేల వరకు ఉంటాయి. 2024 డిసెంబర్ ప్రజాపాలనలో ప్రభుత్వం స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగానే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు . వివిధ రకాల ప్రమాదాలు మరియు ఇతరత్రా కారణాలతో అంగ వైకల్యం ఏర్పడిన వారికి సదరన్ క్యాంపు ద్వారా పొందిన సర్టిఫికెట్లతో పెన్షన్ కొరకు ఎదురుచూస్తున్న సంఖ్య దాదాపు రెండు వేల వరకు ఉంటుందని అనధికారిక అంచనా.

సదరన్ క్యాంపులో పరిమిత కాలానికి ఇచ్చిన సర్టిఫికెట్ల గడువులో పెన్షన్ మంజూరి కాకుండానే నిర్ణీత సమయం అయిపోవడంతో తిరిగి, సర్టిఫికేట్ పొందుటకు అవకాశాలు లేకుండా పోతున్నది. మళ్లీ సదరన్ క్యాంపుకు దరఖాస్తు చేస్తే ఆన్లయిన్ లో తీసుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


వెబ్సైట్ పనిచేయడం లేదు : ఆవుల రాములు, ఎంపీడీవో



పెన్షన్లకు సంబంధించిన ఎటువంటి అప్లికేషన్ అయినను ఆన్లైన్ చేయుటకు వెబ్సైటు పనిచేయడం లేదు. పెన్షన్లు పొందుతున్న వారిలో చనిపోయినట్లయితే వారి కుటుంబంలో అర్హత గల వారికి కొత్తగా వారికి ఇవ్వడానికి కూడా అవకాశం లేదు. కేవలం వద్ధాప్య పెన్షన్ పొందుతున్న వారలో భర్త చనిపోయినట్లయితే భార్యకు పెన్షన్ మంజూరు చేసే అవకాశం మాత్రం కలదు.

పెన్షన్ రాకుండా కాలపరిమితి దాటిన సర్టిఫికెట్లను సవరించాలి

బొంకూరి ఉప్పులయ్య వికలాంగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు



గత కొన్ని సంవత్సరాలుగా సదరన్ క్యాంపు ద్వారా సర్టిఫికెట్లు పొందిన వారికి పెన్షన్లు మంజూరు కావడం లేదు.సదరన్ క్యాంపులో సంవత్సరము, రెండేళ్లుగా కాల పరిమితితో ఇచ్చిన సర్టిఫికెట్లు కాలపరిమితి దాటే నాటికి కూడా పెన్షన్ మంజూరు కావడం లేదు.సర్టిఫికెట్ కాలపరిమితి దాటినదని మళ్లీ సర్టిఫికెట్ కు అప్లై చేద్దామంటే వెబ్సైటు తీసుకోవడం లేదు. దీని ద్వారా అర్హులైన వారు అనేకమంది ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొన్నది. కాల పరిమితి దాటిన సర్టిఫికెట్లను సవరించాలి. వికలాంగులకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారం పెన్షన్ వికలాంగులకు 6 వేలు ఇవ్వాలి.

కొత్త పెన్షన్ లపై దృష్టి సారించాలి : సింగారపు రమేష్ సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు



ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం అర్హత గల వారందరికీ కొత్త పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసి నేటికీ 15 నెలలు కావస్తున్నాను వాటి ఊసేత్తకపోవడం విచారకరం.గతంలోనే బి ఆర్ ఎస్ ప్రభుత్వం 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి నిలుపుకో లేక పోయింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినను అర్హులైన గీత, నేత, వితంతువులు, వద్ధాప్య, వికలాంగుల పెన్షన్లను గుర్తించి వెంటనే వారికి పెన్షన్ మంజూరు చేయాలి. దాదాపు పది సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల మంజూరు చేయుట ఆగిపోయింది. అనధికారా లెక్కల ప్రకారం ఇప్పుడున్న పెన్షన్లకు కొత్తవి రెట్టింపు అవుతాయని ప్రజలలో చర్చ జరుగుతుంది.

పుల్లయ్యకు ఎమ్మెల్యే కోరం పరామర్శ..



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని కొత్తపేట గంధంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుగొండ పుల్లయ్య తల్లి పెనుగొండ పుల్లమ్మ మంగళవారం అనారోగ్యంతో మరణించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పుల్లయ్యను వారి కుటుంబాన్ని పమర్శించారు. కొత్తపేటలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టయూసీ మండల అధ్యక్షులు బొమ్మకంటి రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, జంపాల కుమారస్వామి, పుల్లూరి బాలరాజు, కొల్లిపాక రవి, పసుపులేటి సతీష్, సాయి, గట్టు శ్రీను, దుర్గారావు, ఇస్మాయిల్, బానోతు రాజు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంగపతిరావు ఆశయసాధనకు పాటుపడాలి

● పార్టీ కార్యాలయంలో వర్ధంతి

నవతెలంగాణ-గార్ల:

మండల సీపీఐ(ఎం) పార్టీ నిర్మాణంలో కార్మిక, కర్షక పక్ష పాతి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావు ఆశయసాధనకొరకు పాటు పాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మంగపతిరావు వర్ధంతి ని సీపీఐ(ఎం) మండల కమిటీ అధ్వర్యంలో స్దానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపతిరావు చిత్ర పటానికి మండల కార్యదర్శి అలువాల సత్యవతి, కె.ఈశ్వర్‌లింగంలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్, ఎం.నాగమణి, సీహెచ్.ఎల్లయ్య, బి.లోకేశ్వరావు, కె.రామకృష్ణ, ఎ.రామకృష్ణ, జి.వీరభద్రం, ప్రజా సంఘాల నాయకులు వి.కొండయ్య, టి.నాగేశ్వరరావు, కె.మహేశ్వర రావు, సుజాత, ఉమావతి, ఎస్.నాగరాజు, టి.నవీన్, వి.ఉపేందర్, కె.నరేష్, వినిత్, వెంకటేష్, రణధీర్, తదితరులు ఉన్నారు.

దుర్గమ్మ ఆలయానికి రూ.25 వేల గ్రానైట్ అందజేసిన చిలువేరు సమ్మి గౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వీర బ్రహ్మం గుడి తండా లో నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.25 వేల మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తండావాసులు శాలువాతో సత్కరించి దుర్గమ్మ ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బద్రు నాయక్ బానోత్ బద్రు, బానోతు వెంకన్న (డోజర్), గుగులోతు బద్రు, భూక్య రవి, బానోతు మోహన్, బానోతు సుక్య, తేజావత్ పవన్, బానోతు రమేష్, బాధావత్ వెంకన్న బానోతు తులసీ రామ్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రి తొర్రూర్ కేంద్రంలోనే నిర్మించాలి..

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూర్/తొర్రూర్ రూరల్

తొర్రూర్ ప్రజలకు అందుబాటులో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని, వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొర్రూర్ ప్రాంత సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ ప్రాంత సమస్యలన్నింటిని పరిష్కరించాలని కోరుతూ, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డికి పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. తొర్రూరు ప్రాంత సమస్యలపై వామపక్ష పార్టీల నాయకులు సీపీఐరాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొల్లం అశోక్, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న, న్యూ డెమొక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగయ్యలు మాట్లాడుతూ తొర్రూర్‌లో మంజూరైన



100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూర్ పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంట్ పోల్స్ తొలగించాలని, రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటంతో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూర్‌లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్‌టీవో, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్ ఆఫీస్‌తో పాటు మినీ స్టేడియం, బాలికల హైస్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్‌లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ. యాకూబ్, సీపీఐ తొర్రూర్ మండల బందు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలను తిప్పికొట్టాలి

● విలీన సభలో ఐ.కృష్ణ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ-మహబూబాబాద్

భవనిర్మాణ కార్మిక సంక్షేమాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలను తిప్పి కొట్టాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అన్నారు. మంగళవారం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) విలీనసభ జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో మాధవన్ననగర్‌లోని బట్టు అంజయ్య భవన్‌లో జరిగింది. ఈవిలీనసభకు ఇరుసంఘాల అధ్యక్షులు మాదంశెట్టి నాగేశ్వర్‌రావు, గంటా నాగయ్యలు అధ్యక్షత వహించారు. సభకు ముందు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ నుండి బస్టాండ్ మీదుగా బట్టు అంజయ్య భవన్ వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఐఎఫ్‌టీయూతో పాటు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నో పోరా టాల ఫలితంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 లో వచ్చిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా, సంఘటితంగా సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ్వారపు శ్రీధర్, రాష్ట్ర నాయకులు హెచ్.లింగన్న, గౌని నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బర్, లక్ష్మయ్య, బాలమల్లు, దేశోజు మధు, కామల్ల శ్రీను, పటేల్, బోడ నాగేశ్వరరావు, సురేష్, ఇంజా శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్ గుండ్ల రామన్న, సామ పాపన్న, తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనకు తరలిన నాయకులు

నవతెలంగాణ -మరిపెడ

ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలో జరిగుతున్నటువంటి బీసీల పోరుగర్జన సభకు మహబూబాబాద్ జిల్లా నుండి బీసీ నాయకులు బయలుదేరడం జరిగిందని, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టం తేవాలని కోరారు. ఢిల్లీకి ప్రయాణిస్తున్న వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు రాంప్రభూ, కొత్తకొండ భరత్, గుమ్మడిల్లి లింగమూర్తి, వంగరి బ్రహ్మం, కాసాని శ్యామ్ యాదవ్, ముద్దంగుల యాదగిరి, సంకరి కిరణ్, రమేష్, ప్రకాష్, , తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ భవన్ ముట్టిడి జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఏప్రిల్ 7న చలో గిరిజన సంఘం భవన్ ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కిషన్ నాయక్ కోరారు. మంగళవారం కురవిలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో కిషన్ నాయక్ మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించిందని, కాని గత రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లలో లక్షలాదిమంది రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. 2019-20 సంవత్సరాల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఒక్కో కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయన్నారు. గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించి శాంక్షన్ లిస్ట్ తో పాటు రూ.219 కోట్ల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కార్పొరేషన్లలో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణం విడుదల చేసి చెక్కుల రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలో జమ చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండల కమిటీ సమావేశంలో మండల అధ్యక్షులు బానోతు దేవానాయక్, సీతారాంనాయక్, రాము నాయక్, రాజు నాయక్, పాల్గొన్నారు.

జీపీ కార్మికుల మహాసభను జయప్రదం చేయండి

టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యం

నవతెలంగాణ-బయ్యారం:

ఏప్రిల్ 5న నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహా సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ.. అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, గ్రామపంచాయతీ కార్మికులు కంబాల ఐలయ్య, వెంకట్ రెడ్డి, పిచ్చమ్మ, ఎల్లమ్మ వెంకటమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.